Estd 1926

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Regd. No. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
8 నెలలకు	"	7-00
విడికాపీ	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడునెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి 18 సంచిక 41 • హైదరాబాదు 12 ఫిబ్రవరి, 1965 శుక్రవారం • 6 పేజీలు 7 పైసలు

"హిందీయేతరులు కోరితేతప్ప ఇంగ్లీషువాడకం రద్దుకాదు"

స్వర్గీయ నెహ్రూ హామీలు తు. చ తప్పక అనుసరణకు ప్రధాని శ్రీ శాస్త్రి వాగ్దానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

అధికార భాషా వ్యవహారంలో స్వర్గీయ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కావించిన వాగ్దానాలకు పూర్తిగా కట్టుబడి నాటిని అమలు పరచడానికే తమ ప్రభుత్వం సిద్ధగా ఉందని నేటి రాత్రి రేడియో ద్వారా ప్రసంగిస్తూ ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ప్రకటించారు. ఈ విషయంలో ఏవైనా అపోహలుంటే తాను తన మంత్రిమండలి సభ్యులు పరిశీలించి తొలగించగలమని కూడా ఆయన చెప్పారు. న్యాయాసు రాష్ట్రసంఘటనలపట్ల విచారం వ్యక్తపరుస్తూ ప్రధాని శ్రీ శాస్త్రి ఉద్యమ విరమణకై విజ్ఞప్తి చేశారు.

హిందీయేతర రాజ్యాలవారిపై ఏ విధంగానూ హిందీ భాష రుద్దబడదంటూ ప్రధాని శ్రీ శాస్త్రి హిందీయేతర ప్రాంతాలవారు స్వయంగా హిందీ అవసరమనుకొనే వరకూ ఇంగ్లీషు ఇప్పటివలె కొనసాగించబడుతుందని స్పష్టపరిచారు. యూనియన్ పబ్లిక్ సర్వీసు పరీక్షల్లోకూడా ఇప్పటివలె ఇంగ్లీషు ఉంటుందని ప్రధాని విద్యార్థులనుద్దేశించి తెలియజేశారు ఇంగ్లీషుపద్దని హిందీయేతరులే కోరేవరకూ దాన్ని కొనసాగిస్తామని ఆయన ఘంటాపథంగా బ్రాడ్‌కాస్టు కావించారు యు. పి. ఎస్. సి పరీక్షల్లో హిందీని ప్రవేశపెడితే ముఖ్యమంత్రులు సూచించినట్లు మోడరేషన్ యేర్పాట్లు జరుగుతాయని కూడా ఆయన అన్నారు. హిందీయేతరులకెట్టి అసౌకర్యమూ కలుగరాదన్నదే తమ విధానమని కూడా ఆయన ప్రకటించారు. భాషా సమస్యను ఉన్నత స్థాయిలో హేతుబద్ధంగా పరిశీలి చాల్సిందని ఆయన దేశస్తులకు విజ్ఞప్తిచేశారు. దేశస్తులు తామెక్కడివారైనా, యే ప్రాంతీయులయినా, ఏ భాష మాట్లాడినా తామంతా దేశం కోసమే, దేశ ప్రయోజనానికే పని చేస్తున్నామన్న స్ఫూర్తికలిగి ఉండాలని ప్రధాని కోరారు.

ప్రతి రాష్ట్రమూ తన ప్రాంతీయ భాషలోగాని, ఇంగ్లీషులో గాని పత్రి వ్యవహారం నడుపుకొనే స్వేచ్ఛ కలిగి ఉంటుందనీ, రాష్ట్రాలమధ్య పత్రివ్యవహారం ఇంగ్లీషులోగాని ఇంగ్లీషు తర్జుమాతో గాని జరుపడానికి అనుమతించబడుతుందనీ అలాగే కేంద్రం పంపే హిందీ పత్రాలకు కూడా ఆంగ్ల తర్జుమాలు జత చేస్తారనీ, హిందీయేతర రాష్ట్రాలవారు ఇంగ్లీషులోనే పత్రవ్యవహారం సాగించవచ్చుననీ. కేంద్రములో కూడా ఇంగ్లీషువాడకం కొనసాగుతుందనీ-- ఈ పద్ధతులే తమ ప్రభుత్వ విధానమనీ శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి నేటి రాత్రి స్పష్టంచేశారు.

టి.టి.కె. తమిళ హామీ

ప్రధాని బ్రాడ్‌కాస్టు అనంతరము ఈ రాత్రి కేంద్రార్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి మద్రాసు ఆలిండియా రేడియో కేంద్రం నుండి తమిళంలో ప్రసంగిస్తూ హిందీ వ్యతిరేకోద్యమాన్ని విరమించాల్సిందిగా విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఇందు కై ఆయన ఏమీ ముందు ప్రసంగ పాఠము తయారు చేయలేదు. నేరుగా మైక్ ముందుకు వెళ్ళి యథాలాపంగా ఈ విజ్ఞప్తిని బ్రాడ్‌కాస్టు చేశారు: హిందీ నేర్చదలచని వారు నేర్చనక్కరలేదనీ ఇందువల్ల కేంద్రంలో ఉద్యోగాలు లభించవనేభయం పెట్టుకొనక్కరలేదనీ కూడా టి. టి. కె వెల్లడించారు. హిందీ యేతరులు హిందీని నిరోధిస్తున్నట్లే హిందీవారు ఇంగ్లీషును నిరోధిస్తారు కాబట్టి హిందీవారు కూడా ఇంగ్లీషును కొనసాగించాలని హిందీయేతరులు ఒత్తిచేయడం తగదని టి. టి. కె. పేర్కొన్నారు.

శ్రీ టి.టి.కె విధ్వంసనను, సబ్ ఇన్‌స్పెక్టర్ల హత్యను ఇతర దౌర్జన్యాలనూ నిరసించుతూ ఇటువంటి చర్యల ద్వారా కేంద్రాన్ని ఒత్తిడి చేయజాలడం లాభించదని మందలించారు.

కూడా.

తంజావూరు సమీపాన రెడ్డి పాలయం వద్ద కూడా రైలు లోగీ తగులపెట్టారు. కందమనాడి, విల్లుపురంస్టేషనుల మధ్య రైలుపై ముట్టడిచేస్తున్న గుంపును చెదరగొట్టడానికి కాల్పులు జరిగాయి.

భారత దేశములోని ఐర్లాండ్ రాయబారి విలియం వార్నాక్ 11వ తేదీన హైదరాబాదుకు వచ్చారు.

అధికారభాషపైనెహ్రూ హామీల ఆచరణ

అత్యవసరమని కేంద్రహోం మంత్రి శ్రీ నందా స్పష్ట ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

స్వర్గీయ జవహరు లాల్ నెహ్రూ అధికార భాషా విషయమయి హిందియేతర రాష్ట్రాలకు ఇచ్చిన హామీపై ఆలోచనేకాక ఆచరణ కూడ అవసరమని కేంద్ర గృహ వ్యవహారాల మంత్రి శ్రీ జి. యల్. నందా నేడు విలేఖరుల గోష్ఠిలో ఉద్ఘాటించారు.

ఈహామీలను అమలు పరచటానికై రాజ్యాంగపు సవరణలు అనవసరమని, ఈ విషయమై స్వర్గీయ ప్రధానికూలంకషంగా పరిశీలించిన పిమ్మటనే దేశంలోని ప్రజలతో ఆయనకు గల సన్నిహితత్వము దృష్ట్యా, పరిస్థితుల అవసరాల దృష్ట్యా ఈ నిశ్చయాలను వెలిబుచ్చారని, ఇవి చట్ట బద్ధములు చేయకబడక పోయినా తప్పక ఆచరించబడవలసినవని శ్రీ నందా వివరించారు.

1935 జనవరి 26వ తేదీ తరువాత ఇంగ్లీషు ఉపయోగింపబడరాదనేవిధమేమీ రాజ్యాంగములో లేదనీ, తామింకా హిందీని ఉపయోగించడానికి సంసిద్ధముగాలేమని తలచేవారి పయి దానిని రుద్దడము భావ్యము కాదని, ఈ విషయమై రాజ్యాంగమెట్టి నిబంధనలను ఏర్పరచలేదని, ఇంగ్లీషు వాడకము నిర్నిబద్ధముగా కొనసాగించబడవచ్చునని, వాస్తవముగ ఇంతకు క్రితమువలెనే ఇంగ్లీషు భాష హిందీతోపాటు అన్ని కార్యములలో ఉపయోగించబడవచ్చునని చట్టము కూడా కలదని, కావున రాజ్యాంగాన్ని సవరించేఅవసరములేదని తాము భావిస్తున్నామని ఆయన నొక్కి వక్కాణించారు.

హిందీ యేతర ప్రాంతాలవారిని ప్రభుత్వ సర్వీసులలో చేరటానికి వీలులేకుండ చేయడానికిబలవంతపుచర్యలు గైకొనబడుచున్న ఆరోపణను ఆయన ఖండించారు. పార్లమెంటు సభ్యులతో ఇంగ్లీషు, హిందీలు ఉపయోగించబడే విధానములోలోపాలేవైనా ఉంటే సరిదిద్దుకోగలమని ఆయన హామీ ఇచ్చారు.

ఇంతవరకు ఈ విషయములో తీసుకోబడిన నిర్ణయాలు హిందీయేతర ప్రాంతాల వారిని దృష్టిలోనుంచుకొని, వారు హిందీప్రాంతాలవారితో జరుపగల కార్యకలాపాల్లో ఇబ్బందిపడగల పరిస్థితులు ఏర్పడకుండా తీసుకోబడినవని, కేంద్రప్రభుత్వశాఖల కార్యకలాపాల్లో హిందీ ప్రవేశపెట్టడము బలవంతముగా జరగదని హిందీ తెలియని వారి సౌకర్యాన్ననుసరించే నిదానముగా సరిపుచ్చబడగలదని గృహవ్యవహారాల మంత్రి వెల్లడించారు.

హిందీ తెలియనివారు ప్రభుత్వ సర్వీసులలో చేరడము విషయములో ఎలాంటి నిషేధాలుంటవని. సర్వీసులలో చేరిన పిమ్మటనే వారు హిందీ నేర్చుకోవలసియుంటుందని. దీనికి కూడా కాలపరిమితి కెట్టి వారిని ఇబ్బంది పెట్టడము జరగదని శ్రీ నందా స్పష్టపరిచారు.

యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షలలో భాష విషయములోన్ని సంవత్సరాలనుండి పరిశీలనలో యున్నదని, ఒక కార్యక్రమము కూడ రూపొందించబడినదని. కాని ఈ విషయములో గూడ తమప్రయోజనాలు దెబ్బతీయబడుతున్నవని భావించే వారి సమ్మతిలేకుండా అమలు పరచము. టూ జరగదని, ముఖ్యమంత్రులందరూ ఏవాదయినా పరీక్షల భాషవిషయంలో తూర్పురాక తప్పదని అంగీకరించారని, ఇంగ్లీషు భాష నెన్నుకొనే వారికి నష్టములుగలుగకుండ ఉండే విధానము ఏర్పాటుచేయబడాలని ఆయన అంగీకరించారు.

ఈ విధానము రూపొందించటములో ఏ వర్గానికి చెందినదారు కూడ నష్టపోకుండేట్లు చూడాలని, ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు పూర్ణాంగీకారముతో ఈ విధానము అమలు పరచబడాలని, ఈ సందర్భములో త్రిభాషాసూత్రము అన్ని ప్రాంతాలలో కట్టుదిట్టముగా అమలు పరచబడాలని తామీ విషయమై జోనల్ కౌన్సిలు సమావేశాలలో అనేకమార్లు నొక్కి చెప్పామని, అన్ని రాష్ట్రాలు ఈ సూత్రాన్ని సరియైన రీతిగా అమలు పరుస్తామని అంగీకరించాయని ఆయన చెప్పారు.

కైరాన్ హత్య వ్యవహారం

ప్రతాప్ సింగ్ కైరాన్ హత్య రాజకీయమైనదన్న ఊహాలు నిరాధారములని, దర్యాప్తులలో ఇటువంటి ఊహలకు తావిచ్చే విశేషాలేవీ కనుగొనబడలేదని. ఈ హత్యకు రాజకీయాలకు ముడిపెట్టడము అలజడి కలిగించడమే అవుతుందని శ్రీ నందా ప్రకటించారు.

లంచగొండితనం

పాలనాయంత్రాంగమునుండిలంచగొండితనము, అవినీతిని నిర్మూలించడములో వ్యక్తులను నిరాధార నిందారోపణలు, నిర్నిమిత్తముగా బాధలు పెట్టడము మొదలగునవి జరుగకూడదని ఆదేశాలందచేయబడినవని కేంద్ర మంత్రి వెల్లడించారు.

ఆకాశరామన్న ఉత్తరాలపై చర్యలు గైకొనబడకూడదని, ఇటువంటి జాగ్రత్తలవలన నిర్దోషులయిన వ్యక్తులు అనవసరంగా ఇబ్బందుల పాలు కాకుండ రక్షింపబడగలరని శ్రీ నందా అభిప్రాయం వెలిబుచ్చారు.

సమితి సంస్థలకు భారతీయుల ఎన్నిక

ఐక్యరాజ్యసమితి, ఫిబ్రవరి 11

సమితికెంది మూడు విభిన్న సంస్థలకు ఐక్యరాజ్యసమితి ముగ్గురు భారతీయులను ఎన్నుకొన్నది

మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్‌ను జనవరి1నుంచి మరో మూడేండ్లపాటు ఎన్నుకొన్న వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూను, సైలేంద్రకుమార్ సింగ్‌ను కూడా ఎన్నుకొన్నారు.

ఢిల్లీలో ఎం.పిల. వసతి గృహం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఈ నెల 14వ తేదీ ఆదివారం నాడు న్యూఢిల్లీలో పార్లమెంటు సభ్యుల వసతి గృహానికి, క్లబ్బుకూ ప్రారంభోత్సవం జరుపుతారు. దీనికి వల్లభాయ్‌పటేల్ భవనమని నామకరణం చేశారు.

పార్లమెంటు భవనానికి సమీపాన రఫీమార్గులో నిర్మించబడిన యీ వసతి గృహంలో 144 గదులున్నాయి. దాదాపు 720 మంది కూర్చునేందుకు సౌకర్యం గల పేక్షక మందిరం పుంది. ఈ వసతిగృహం, క్లబ్బుల నిర్మాణానికి రూ 48-82 లక్షలూ, పేక్షకమందిరం నిర్మాణానికి రూ.18-88 లక్షలూ ఖర్చు అవుతుందని అంచనా.

వియత్నాం యుద్ధంలో కొత్త దశ ప్రారంభం

త్వరలోనే యుద్ధ మంత్రిమండలిని ఏర్పాటు చేయనున్నట్లు తాత్కాలిక ప్రధాని ప్రకటన

సైగాన్, ఫిబ్రవరి 11

వియత్నాంలో అమెరికా ప్రథమ ఉపద్రవం ఏర్పాటుచేసిన డా నాంగ్ విమానస్థావరంపై కమ్యూనిస్టు గెరిల్లాలు నిన్న అనేకదాడులు జరిపారు.

పరిసరాలలోని కొండల్లోకి ప్రవేశించి, యీ స్థావరాన్ని నిర్మూలించడానికి కమ్యూనిస్టులు ప్రయత్నించారు.

ప్రభుత్వదళాలు: ఫయిటర్ బాంబర్లు వెంటనే తగినచర్యలుతీసికొని కమ్యూనిస్టులదాడిని ఎదుర్కొగలిగాయి.

సైగాన్‌కు తూర్పుగా 85 మైళ్ళ దూరంలోని కుబివద్దమరో యుద్ధం జరిగింది.

వియత్నాంలో యుద్ధం కొత్తదశలోకి ప్రవేశిస్తున్నట్లు దక్షిణ వియత్నాం తాత్కాలిక ప్రధాని గాయెన్ జన్ అన్నారు.

అమెరికా స్థావరాలపై గెరిల్లా దాడులను ప్రస్తావించి, కమ్యూనిస్టుల దురాక్రమణను సాగనివ్వ లేమని అయన అన్నారు.

తమతట తాముగా విమాన దాడులు జరపలేమనీ, అవసరాన్ని బట్టి నిర్ణయం చేయ గలమని జనీ అన్నారు.

కొద్దిరోజుల్లోనే ప్రస్తుత తాత్కాలిక ప్రభుత్వస్థానే కొత్త యుద్ధమంత్రిమండలిని ఏర్పాటు చేయ గలమని కూడా ఆయన తెలిపారు.

వైనా రక్షాలు అమెరికా విమాన దాడులను నిరసించినా, ఉత్తర వియత్నాంకు సైనిక ఆర్థిక సహాయాన్ని పెంచడ కన్నా సూటిగా మరేమీ చేయలేవని ఆయనఅన్నారు.

ఉత్తర వియత్నాం రక్షణ సమస్య

రష్యాతో ఒప్పందం

మాస్కో, ఫిబ్ర 11

ఉత్తర వియత్నాం రక్షణ శక్తిని పటిష్ఠంచేయడానికి తీసికోవలసిన చర్యలపై రష్యా-ఉత్తర వియత్నాంల మధ్య అంగీకారం కుదిరినట్లు సన్నరాత్రి అభిజ్ఞవర్గాలలో అన్నారు.

రక్షణసమస్యలపై తరచుగా రెండు ప్రభుత్వాల మధ్య సంప్రదింపులు జరుగుతుండాలని కూడా కోసిగిన్, ఉత్తర వియత్నాంనాయకులు అంగీకరించారు రష్యా ప్రధాని పెకింగ్‌కు బయలుదేరబోయేముందు సంయుక్త ప్రకటనపై వీరు సంతకాలు చేశారు. ఈ ప్రకటనలో ఈ అంశాలు ఉన్నాయి.

సహాధ్యక్షస్థానం నుండి బ్రిటన్ విరమణ

లండన్, ఫిబ్ర 11

ఇండోచైనా ప్రాంతానికి సంబంధించిన 1954 జెనీవా సమావేశపు సహాధ్యక్ష పదవినుండి వైదొలగడానికి బ్రిటన్ నిర్ణయించుకున్నట్లు ఇక్కడ అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది.

పురుషుడుగా మారిన మహిళ

జమ్మూ, ఫిబ్ర 11

ఇక్కడి ఒక విద్యాశాఖ కార్యాలయంలో పని చేస్తున్న మహిళ లింగ రూపం మారిపోయింది.

పదేండ్ల క్రితం ఆమెకు వివాహమైంది. నిన్న ఆమె ఒక కార్యక్రమానికి పురుష రూపములో రాగా అంతా విస్మయం చెందారు.

ఆపరేషన్ అనంతరం ఆమె లింగ రూపం మారిపోయింది.

ఆమె తన పేరును మార్చు చేయమని కోరుతూ అధికార్లకు వ్రాసింది.

రైల్వేలపై ఆవేశపరుల కేంద్రీకరణ

మద్రాసు, ఫిబ్రవరి 11

హిందీవ్యతిరేకోద్యమం నేడు మద్రాసు రాష్ట్రములో రైలేలవిధ్వంసన, రైళ్ళ పరుగులు రామపీరితి, దుకాణాలు తగులపెట్టడం, ప్రభుత్వాస్తులను ధ్వంసంచేయడం మున్నగు రూపాలను ధరించడంతో 12 కేంద్రాలకు సైనికపటాలాలు పంపవలసి వచ్చింది. సైన్యం జోక్యం తీసుకోలేదుగాని నేడు పలు తావుల్లో పోలీసులు కనీసం నాలుగు సార్లయినా కాల్పులు జరిపారు. ఫలితముగా నేడు ముగ్గురైనా మరణించిఉంటారని తెలుస్తున్నది. సవరమైతే రేపు మద్రాసులో కర్ఫ్యూ విధింపబడవచ్చునని పోలీసు కమీషనర్ సూచించారు.

కోయంబుత్తూరులో నిన్న సినిమా హాలుపై దాడి చేసిన ప్రదేశములోనే గుర్తు దుకాణాల్ని తగులపెట్టడం ప్రారంభించాయి. సాయుధ రిజర్వు పోలీసు ఆప్రాంతాన్ని పూర్తిగా చుట్టివేసి ఎవరినీ కదలనీయడం లేదు. లాఠీచార్జి లాభం లేకపోగా పోలీసులు కాల్పులు కూడా జరిపారు. ఫలితం తెలియరాలేదు.

రాష్ట్రమంతటా అనేక అరెస్టులు సాగాయి.

నేటి ఉదయంనుండి ప్లానుప్రకారం విద్యార్థులు ప్రదర్శకులు అనేక స్టేషనులలో రైళ్ళను ఆపివేసి, లోగిల్ని తగులపెట్టి, రైల్వేఆస్తికి నష్టం కలిగించడము మొదలు పెట్టారు. మన్నాపరై అను స్టేషన్‌లో రైలును జనం ఆపివేయగా పోలీసులు వచ్చి కాల్పులు జరిపారు. ఎందరు చనిపోయిందీ ఈ రాత్రివరకూ సమాచారం అందలేదు. మదాసు గోనుగాకారం స్టేషన్‌వద్ద ఒక కాన్‌స్టేబిల్ ఆత్మరక్షకై కాల్పులు జరుపగా ఒక పిల్లవాడు చనిపోయాడు. ఇక్కడ రెండు వేల మందికలిసి సింహళ ఎక్స్‌ప్రెస్‌ను ఆపి అందర్నీదింపి లోగికి నిప్పంటించారు. మాంబళంవద్ద లెవెల్ క్రాసు గుగేట్లను ఊడదీసి స్లీపర్లను లాగివేసి రైల్వేకు అడ్డంగా కుప్పవేసి తగులపెట్టారు. మదాసువేరే రైళ్ళనిం టినీ మాంబళం, కోడంబాకులవద్ద ఆపివేసి రాళ్ళతోకొట్టి ధ్వంసం చేశారు. నేడు సుబార్బన్ రైళ్ళు నిలిపివేయబడ్డాయి.

(కొన్ని తొలి వార్తలు 2వ పేజీలో)

కోయంబుత్తూరుకు 18 మైళ్ళ దూరాన కరునుగైవద్ద గుడ్సుకు చేర్చి ఉన్న ఒక రైలులోగిని తగులపెట్టారు పెంకాసి- కడయనల్లూర్ల మధ్య రైలు లైను పీకిపారవేసినట్లు తెలుస్తున్నది. సోమినూర్ అనుచోట రైల్వేబ్రిడ్జిను దోచుకొనితగులపెట్టారు. తంజావూరు, పుదుచ్చేరిల్లో కూడా విధ్వంస చర్యలు జరిగాయి. పుదుచ్చేరిలో రైల్వే స్టేషన్ కొన్నిదుకాణాలు తగులపెట్టబడ్డాయి. సైన్యాన్ని అధికారులు పిలిపించారు కూడా.

తంజావూరు సమీపాన రెడ్డి పాలయం వద్ద కూడా రైలు లోగి తగులపెట్టారు. కందమనాడి, విల్లుపురంస్టేషనుల మధ్య రైలుపై ముట్టడిచేస్తున్న గుంపును చెదరగొట్టడానికి కాల్పులు జరిగాయి.

బెంగుళూరులో బాష్పవాయు ప్రయోగం

సోమవారంవరకు పాఠశాలల మూసివేత, 80 మంది నిర్బంధం

బెంగుళూరు, ఫిబ్ర 11

బెంగుళూరు కార్పొరేషన్ ప్రాంతంలోని అన్ని ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలన్నీ రేపటినుండి రెండు దినాలపాటు మూసివేయబడుతాయి. ఈవేళ జరిగిన హిందీ వ్యతిరేకోద్యమ ప్రదర్శనలు ప్రారంభమైన ఫలితంగా ఈ ఉత్తర్వులు జారీఅయ్యాయి.

రాళ్లు రువ్వుతున్న ప్రదర్శకుల్ని బెంగుళూరుస్టేషన్ ప్రాంతం నుండి చెదరగొట్టడానికి పోలీసులు రెండు సార్లు బాష్పవాయువు ప్రయోగించారు. ఈ ప్రదర్శనలలో నేడు 2వేల మందికిపైగా విద్యార్థులుపాల్గొన్నారు.

ఒక గుడ్సు రైలును ఆపివేయ ప్రయత్నించిన గుంపును పోలీసులు నిరోధించి 80 మందిని కస్టడీలోకి తీసుకున్నారుకూడా.

నగరంలో రవాణా బస్సులన్నింటినీ నేడు ఉపసంహరించారు.

డా॥ రాధాకృష్ణన్, శ్రీ శాస్త్రికి నీవిన్ ఆహ్వానాలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 11

బర్మా విప్లవ మండలి అధ్యక్షుడు జనరల్ నీవిన్ తమ దేశ పర్యటనకు రావలసిందిగా రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రికి ఆహ్వానాలు అందజేశారు.

నేడు వెల్వడిన సంయుక్త ప్రకటనలో ఈ ఆహ్వానాన్ని భారతనాయకులు ఆమోదించినట్లు తెలుపబడింది.

భాషా సమస్యపై విభేదాలు: కేంద్ర ఆహార మంత్రి సుబ్రహ్మణ్యంరాజీనామ

పెట్రోలియంశాఖ సహాయమంత్రి శ్రీఅలగేశన్ కూడా వైదొలగదలిచినట్లు తెలివిడి

న్యూఢిల్లీ, ఫిబ్ర 11

అధికార భాషా సమస్యపై అభిప్రాయభేదాలు కారణముగా కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ సి సుబ్రహ్మణ్యం నేడు తన మంత్రి పదవికి రాజీనామాను అందజేసినట్లు తెలుస్తున్నది. ఇదే కారణంపై కేంద్ర పెట్రోలియం రసాయనాల సహాయ మంత్రి శ్రీ ఎ. వి. అలగేశన్ కూడా రాజీనామాను ఇచ్చారని అవగతమౌతున్నది.

ప్రస్తుతం కేంద్రం అనుసరిస్తున్న భాషా విధానం తనకు సంతృప్తికరంగా లేదని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రధానికి వ్రాసిన రాజీనామా లేఖలో తెలిపారట. స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ ఇచ్చిన హామీలను చట్టబద్ధంగా స్థిరీకరించి అమలు పరచాలని తాను కోరుతున్నట్లు కూడా శ్రీ సుబ్రహ్మణ్యం వ్రాశారట.

నేడు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రితో ఫోన్ పై మాట్లాడారు

భాషా సమస్యపై నేడొక సందేశమిస్తూ శ్రీ సుబ్రహ్మణ్యం లక్ష్యసాధనకై మద్రాసు రాష్ట్రంలో విద్యార్థులు ఈనాడు పూనుకుంటున్న ఉద్యమము అవసరం కాదన్నారు. తమ ఆందోళనను వారివరకే వ్యక్తీకరించారు. ఒక పద్ధతిని హిందీయేతర ప్రాంతాల వారికి సంతృప్తికరముగా తయారుచేసే బాధ్యత ఇక నాయకులకు వదిలిపెట్టాలి. ఆ లక్ష్యానికే తాను పని చేస్తాను అని శ్రీ సుబ్రహ్మణ్యము అన్నారు.

ప్రధాని వ్యాఖ్య

శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ అలగేశన్‌ల రాజీనామాలు తనకు చేరాయని ప్రధాని శ్రీ శాస్త్రి నేడు విలేఖరులతో చెప్పారు. వారిని మంత్రి వర్గములో ఉండాల్సిందిగా తాను కోరడ

(చివరి పేజీ చూడుడు)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

రాజేంద్రనగర్ గ్రామసేవకాన్, శిక్షణకేంద్రం లోని దాక్షతోటలలో గల అనాలేపాహి ఇతర రకముల ద్రాక్షల బహిరంగవేలం అమ్మకం జరుగునని ఇందుమూలమున తెల్పనైనది.

1. హైదరాబాద్-80, రాజేంద్రనగర్ గ్రామసేవకాన్ శిక్షణకేంద్రములోని దాక్షతోటలలోని అనాలేపాహి మరియు ఇతర రకముల దాక్షలు 28-2-1965 సా॥ 2-00 గం॥ బహిరంగవేలంలో అమ్మబడును.

2. వేలంలో పాల్గొనదలచినవారు వేలం ప్రారంభించు లోపు రు. 1,000/- డిపాజిట్ చేయవలెను.

3. పాట కొట్టివేయబడిన ఎక్కువ పాటదారు పైన పేర్కొనబడిన రు. 1,000/- కి అదనముగా పాటవిలువ 25% సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించవలెను.

4. పంటకోతలు 2-3-1965 నుండి ప్రారంభమయి 15-4-1965 కి పూర్తగును, ఎట్టి పరిస్థితిలో యీ గడువు మించదు.

5. ఉద్దేశ్యంగల పాటదార్లు ప్రదేశమునకు వచ్చి రాజేంద్రనగర్ గ్రామసేవకాన్ శిక్షణకేంద్రం, ప్రిన్సిపాల్ అనుమతితో దాక్షతోటలను పని రోజులలో ఉదయం 8-0 నుండి 11-30 సా॥ 2) నుండి 5-0 గం॥ మధ్య తనిఖీ చేసుకోవచ్చును.

6, అమ్మకపు నిబంధనలు షరతులు మరియు ఇతర వివరములు ప్రిన్సిపాల్ గ్రామసేవకాన్ శిక్షణకేంద్రం, రాజేంద్రనగరము నుండి పని వేళలలో పొందవచ్చును.

ప్రిన్సిపాల్

గ్రామ సేవకాన్ శిక్షణకేంద్రం, రాజేంద్ర నగర్.

బ్లాక్ మార్కెట్ చేసిన ఇద్దరు వర్తకుల అరెస్టు

సికింద్రాబాద్‌లో సంఘటన

హైదరాబాద్, ఫిబ్రవరి 11

సికింద్రాబాద్‌లోని ఇద్దరు వ్యాపారస్థులు బ్లాక్ మార్కెట్‌ధరకు బియ్యం అమ్మినందుకు ప్రత్యేక గూఢచారి దళంవారు అరెస్టు చేశారు.

మోండా బజారులోని ధాన్యము వర్తకుడు సద్రుద్దీన్ కిలిడి బియ్యాన్ని క్వింటల్ 88 రూపాయలకు అమ్మకం చేశాడు. ప్రభుత్వం నిర్ణయించిన ధర 78 రూపాయలు.

హిస్సంగ జీలోని లక్ష్మీ ట్రేడింగ్ కంపెనీ యజమాని కాసస్ అక్కుర్లు బియ్యాన్ని క్వింటల్ 77 రూపాయలకు అమ్మాడు. దానికంట్రోలు ధర 67 రూపాయలు.

బియ్యాన్ని బ్లాక్‌మార్కెట్ ధరకు అమ్మినందుకు సనత్‌నగర్‌లోని రాఘవులు అనే రిటైనర్ వర్తకునికి మూడవ తరగతి నగర మేజిస్ట్రేటు శ్రీ నరహరి రావు 250 రూపాయలు జరిమానా విధించారు. ఆ వర్తకుడు ధరలజాబితా కూడా వేళ్లాడగట్టలేదు.

.....

దక్షిణ వియత్నాం వియట్‌కాంగ్ దళాల మధ్య సంఘర్షణ

డానంగ్ (దక్షిణ వియత్నాం), ఫిబ్రవరి 11

డానంగ్ విమానాశ్రయానికి నైఋతిగా 8 మైళ్ళ దూరములో దక్షిణ వియత్నాం దళాలకు, వియట్‌కాంగ్ గెరిల్లాలకు నిన్న తీవ్ర సంఘర్షణలు జరిగాయి.

మొదటి వార్తలలో వివరాలు తెలియలేదు. అయితే దక్షిణ వియత్నాం సైన్యాలు వియట్‌కాంగ్‌కు చెందిన మరణశిబిరాలను అనేకము స్వాధీనం చేసికొన్నట్లు ప్రకటించారు.

వియట్‌కాంగ్ దళాల్లో 600మంది ఉన్నారు. మరో గెరిల్లాదళము డానంగుకు వాయువ్యముగా 70 మైళ్ళ దూరములో ఉన్నది. దానిలో 200 మంది ఉన్నారు.

డానంగ్ వైమానిక స్థావరము సైగాన్‌కు ఆగ్నేయముగా 375 మైళ్ళ దూరములో ఉన్నది.

—

విజయవాడలో జూదగాళ్ళకు-రౌడీలకు జరిమానాలు

విజయవాడ, ఫిబ్రవరి 11

విజయవాడ రెండవతరగతి మెజిస్ట్రేటు పిగ్గిట్ మేజిస్ట్రేటు శ్రీ ఎం. వెంకట్రామయ్య 18 మంది స్త్రీలకు తలా 12 నెలల శిక్ష విధించారు. వీరు భారతశిక్షాస్మృతి 294 సెక్షన్ క్రింద నేరంచేసినట్లు పరిగణించబడ్డారు.

20మంది గుండాలకు యిదే మేజిస్ట్రేటు జరిమానాలు, వీరిలో 4 గురికి తలా 4 వారాల శిక్ష విధించారు.

27మంది జూదగాళ్ళకు, సినిమా హాళ్లులో పోగపట్టిన 15 మంది కిరోడ్డునిల ధనాలను ధిక్కరించిన 111 మందికి జరిమానాలు విధించారు.

మొత్తము 202 మందిని విచారించారు. 1070రూపాయల జరిమానా విధించారు.

సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ డి.వి. నింగరాజు, సబిన్‌స్పెక్టర్లు శ్రీ అబ్దుల్ రషీద్, శ్రీ ఎస్. పట్టాభిరామిరెడ్డి, శ్రీ కె. భీమారావు సహాయముతో అసిస్టెంటు పోలీసు సూపరింటెండెంటు యీ దాడులు జరిపారు.

—

రష్యా అధ్యక్షునితో శ్రీమతి ఇందిర చర్చలు

మాస్కో, ఫిబ్ర 11

భారత సమాచార మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న రష్యా అధ్యక్షుడు అనస్టాస్ మికోయన్‌ను కలిశారు.

రెండు దినాలకుమళ్ళాంపై ఇక్కడికి వచ్చిన శ్రీమతి ఇందిరాగాంధి మొన్న జవహర్లాల్ స్మారక చిత్రపట ప్రదర్శనను ప్రారంభించారు. రష్యా కమ్యూనిస్టుపార్టీ నాయకుడు లియొనిడ్ బ్రెజ్‌నేవ్, విదేశాంగ మంత్రి ఆండ్రీ గ్రోమికోలను కలిశారు ఈచర్చల్లో ప్రత్యేకించి పేర్కొనదగిన విశేషాలేమీ లేవని శ్రీమతి ఇందిర నేడు విలేఖరులగోష్ఠిలో తెలిపారు.

రష్యా నాయకులతో వీట్నాం సమస్యనుకూడా ఆమె చర్చించారు గాని వివరాలేమీ వెల్లడించలేదు

నేడామె మెక్సికోలో స్వదేశానికి చేరారు.

—

కలరాపల్ల 87 మంది మృతి

ముజఫర్‌పూర్, ఫిబ్ర 10

గడచిన రెండున్నర మాసాల్లో ముజఫర్‌పూర్ జిల్లాలో కలరాపల్ల 87 మంది చనిపోయినట్లు అధికారికంగా వెల్లడించబడ్డది.

చాంద్రకోధి సంవత్సర మాఘ శుద్ధ ఏకాదశి రా 6.53 వృశ్చిక ఉ 9-47 సా 5-25మొ 6-52 వరకు మత్రయ భీష్మఏకాదశి

(శాలివాహన శకము: 23-11-1886)

12-2-1965 శుక్రవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

12-2 1965

శుక్రవారము

ఇండియా-బర్మా సంబంధాలు

- ::: -

ఇండియా-బర్మాదేశాలు రెండూ ఒకేతడవ స్వాతంత్ర్యంపొందిన రాజ్యాలు వీనిసంబంధాలు తొలి నుండే స్నేహపూర్వకంగా సామరస్యంతోనేఉన్నా కొంతకాలం నుండి బర్మాఆర్థిక వ్యవస్థను అభివృద్ధిపరచడానికి ఆదేశం ప్రభుత్వం తీసుకుంటున్న జాతీయీకరణ చర్యలవల్ల అక్కడస్థిరపడిపోయిన లక్షలాది భారతీయ కుటుంబాల జీవికకు ముప్పు వాటిల్లి అధికసంఖ్యలో తిరిగి మాతృదేశానికి కాందిశీకులుగా రావలసిన పరిస్థితిఏర్పడినది. మనదేశంనుండి కొన్ని దశాబ్దాలకు పూర్వం బర్మాకువెళ్ళి స్థిరపడిన భారతీయులు వ్యవసాయ వ్యాపార రంగాలలో గణనీయ స్థానాన్ని ఆక్రమించి ఆదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఎంతగానో దోహదంచేశారు. ఐనా వీరిలో చాలామంది స్వదేశానికి తమ మూటాముల్లె కట్టుకొని తిరిగిరావలసినపరిస్థితి ఏర్పడినది. వీరికి బర్మా ప్రభుత్వం నష్టపరిహారాన్ని ఇవ్వడంలోను చాలా పేచీలు తలెత్తినవి. ఈకారణాలవల్ల కొంత అపోహ బర్మాపట్ల ఏర్పడటానికి కారణమయింది. బర్మా భారతవ్యతిరేకంగాచైనా అనుకూలముగా తయారవుతున్నదాఅని అనుమానించాల్సి వచ్చింది. ఐతే ఇట్టి సమస్యలు బర్మాలోని భారతీయులేకాదు, సిలోన్‌లో స్థిరపడినవారుగూడా ఎదుర్కొనవలసివస్తున్నది.

ఈమధ్య బర్మావిప్లవమండలి అధ్యక్షులు జనరల్ నీవిన్ మన దేశానికి సుహృద్భావ పర్యటనపై వచ్చారు. వారితో ప్రధాని శాస్త్రి ఇతర భారతనాయకులు ఉభయదేశాలకు సంబంధించిన వివిధ అంశాలను చర్చించారు. వీరి సంప్రదింపులవల్ల పరస్పర అవగాహన ఉభయదేశాల సమస్యల ఒరినొకరు అవగాహన చేసుకొనటంజరిగినదని ఎట్టిపొరపులు సంశయాలు ఏర్పడకుండా రెండుదేశాలు తమస్నేహసంబంధాల కొనసాగించుకొనవచ్చని ఆశింపనగును. మనవలెనే బర్మా శాంతియుత సహజీవనాన్ని కాంక్షిస్తున్నది. అలీన విధానాన్ని అనుసరిస్తున్నది. పొరుగు దేశమైన మనతో స్నేహాన్ని వృద్ధిచేసుకొనడంవల్ల ఉభయ దేశాలకు కలిగే ప్రయోజనాలు గూడా అధికమే.

ఆగ్నేయ ఆసియా రాజ్యాలలో అంతరంగిక స్థిరత శాంతి ఈరోజులందు చాలా కొరవడి ఉన్నది. రెండూ ఉంటేనే బర్మా ఇండియాలాంటి దేశాలు ప్రజాభ్యున్నతి సాధనకు ఆర్థిక అభివృద్ధికి నిరంతరాయంగా కృషిచేయవచ్చు. అటులాలోస్ ఉభయ వియత్‌నామ్‌లు కాంబోడియాలలోగాని లేక ఇండియా చైనాసరిహద్దుల్లోగాని ఆస్తిమిత్వం ఉద్రిక్తపరిస్థితులు యుద్ధవాతావరణం నెలకొని ఉంటే దాని ప్రభావం రుగుదేశమగు బర్మాపై పడకమానదు. భారతదేశంవలె బర్మాగూడా అణ్వాయుధ నిషేధఒప్పందంపై సంతకంచేసిన రాజ్యం. చైనావలె అణ్వాయుధాల తయారీపూను కొనక భారతదేశము అణుశక్తి శాంతియుత అభివృద్ధికి కృషి చేస్తున్నందున ఉద్రిక్తతలను హెచ్చించక సడలింపునకే దోహదంచేసే ఈ విధానాన్ని బర్మా అహ్వానిస్తున్నది. జనరల్ నీవిన్ భారత పర్యటన బర్మాఇండియా సాధారణ సంబంధాల అభివృద్ధికి మాత్రమేకాక ఆర్థిక రంగంలో గూడా ఉభయదేశాల సాన్నిహిత్యానికి దోహదకారికాగలదని ఆశింపవచ్చును.

—

స్వల్పధరల పాఠ్యగ్రంథాల ప్రదర్శన

డాక్టర్ డి.ఎస్. రెడ్డి ప్రారంభోత్సవం

హైద్రాబాదు, ఫిబ్రవరి 11

స్వల్పధరలు నిర్ణయించిన పాఠ్యగ్రంథాల ప్రదర్శనకు ఉస్మానియా వైస్‌ఛాన్సలర్ డాక్టరు డి.ఎస్.రెడ్డి నిన్న ప్రారంభోత్సవము చేశారు. పి ఎల్ 480 నిధులను ఉపయోగించుకోడానికి యీ పాఠ్యగ్రంథాల ప్రచురణ ఉత్తమమైన మార్గమని డాక్టరు రెడ్డి అన్నారు.

నిజాంట్రస్టు వంటి సంస్థలు పాఠ్యగ్రంథం ఖర్చులో 25శాతాన్ని, పాఠ్యగ్రంథం కొనదలచుకొన్న బీదవిద్యార్థులకు విరాళమివ్వాలని డాక్టరు రెడ్డి సూచించారు.

అతకుపూర్వం ఆర్గనైజింగ్‌కమిటీ తరపున యీ పథకాన్ని వివరించారు.

ఇండియా-అమెరికాలు కలిసి యీ గ్రంథాలను నిర్ణయిస్తున్నాయి. ఈ కమిటీకి భారత ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శి అధ్యక్షుడు.

అమెరికాప్రభుత్వం, శాంతికోసము ఆహారం సంఘం ఏర్పాటు చేసిన నిధి నుంచి పుస్తకాల ప్రచురణ ఖర్చులో కొంతభాగాన్ని భరిస్తున్నది.

1961లో యీ పథకాన్ని ప్రారంభించారు. నాటినుంచి అనేక అంశాలపై గ్రంథాలను ప్రచురించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయము లైబ్రరీ బిల్డింగ్సువారు యీ ప్రదర్శన ఏర్పాటుచేశారు.

హిగిన్‌బాదమ్స్ ప్రతినిధి శ్రీ వేణుగోపాల్ వందనసమర్పణ చేశారు.

—

అఖిలభారతవ్యవసాయ సర్వీసు ఏర్పాటు

కేంద్రం నిశ్చయించినట్లు

శ్రీ పుల్లారెడ్డి వివరణ

హైద్రాబాదు, ఫిబ్ర 11

దేశంలోని వ్యవసాయాభివృద్ధికి దోహదమొగసటానికి దానికి గౌరవ ప్రతిపత్తులు కల్పించటానికి అఖిలభారత వ్యవసాయ సర్వీసు నెలకొల్పటానికి భారత ప్రభుత్వము నిశ్చయించినదని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయము వైస్ ఛాన్సలర్ శ్రీ ఎం. పుల్లారెడ్డి వ్యవసాయ కళాశాల వార్షికోత్సవములో నిన్న వెల్లడించారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి సత్యనారాయణరాజు ఈఉత్సవానికి అధ్యక్షత వహించి బహుమతి ప్రదానం గావించారు.

శ్రీ పుల్లారెడ్డి తమ ప్రసంగములో వ్యవసాయ పట్టభద్రులు కొత్త సర్వీసులో పోటీ పరీక్షలలో గెలుపొంది చేరటానికి ప్రయత్నించాలని ఉపదేశించారు. దేశములో అధిక సంఖ్యాకుల వృత్తి, పరిశ్రమలకన్నిటికీ వాయకత్వ స్థానములో నుండునది మానవప్రాణాలను సంరక్షించేది అయిన వ్యవసాయం ఇంత వరకూ నిర్లక్ష్యపరుపబడిందనీ, లోధన, పరిశోధన, క్షేత్రములో కార్యకలాపాల ద్వారా ఆధునిక విజ్ఞాన పద్ధతులను కర్షకులలో ప్రచారముచేసి అధికాహారోత్పత్తులు సాధించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఈకృషిలో ప్రయోజనకారిగా రూపొందగలదని శ్రీ పుల్లారెడ్డి వక్కాణించారు.

దక్షిణ భారతంలో వ్యాపిస్తున్న హిందీభాష వ్యతిరేక సమ్మెలలో పాల్గొనందుకు ఆయన కళాశాల విద్యార్థులనుఅభినందించారు సమ్మెల్లో పాల్గొనటంవలన విద్యార్థులు భవిష్యత్తుమీ పాడుచేసుకుంటున్నారని, సమస్యల పరిష్కారానికి ఇతర మార్గాలు కలవని ఆయన చెప్పారు.

ప్రధాన న్యాయమూర్తి తమఆధ్యక్షోపన్యాసములో ఈ సంవత్సరము రిపబ్లిక్ దినోత్సవాలు విద్యార్థులక్రమశిక్షణ రాహిత్య చర్యలవలన కలుషితం గాబడినవని, కాని హైదరాబాదులోని కళాశాలల విద్యార్థులు క్రమశిక్షణా సంప్రదాయాల్ని విడనాడనందుకు తాము సంతోషిస్తున్నామని చెప్పారు.

క్రమశిక్షణ పెంపొందించుకోవడం అతి ముఖ్యమని, ఉత్తర-దక్షిణాల సంస్కృతుల కలయికకు స్థలమయిన హైదరాబాదు నగరం సహనమునకు నిలయమని ఆయన అభిభాషించారు.

రాష్ట్రములో వ్యవసాయ విశ్వవిద్యాలయము స్థాపించబడడము అధికాహారోత్పత్తి సాధించడంలో దోహదకారి కాగలదని ఆంధ్రప్రదేశ్‌లోని మూడు మహానదులు, వాటిపై స్వాతంత్ర్యానంతరం నిర్మించబడిన ప్రాజెక్టులు రాష్ట్రానికి దేశానికి ధాన్యాగారంగా మార్చాయని శ్రీ రాజు చెప్పారు.

వ్యవసాయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ హెచ్. ఎ. అన్సారీ కళాశాల కార్యకలాపాల గురించి నివేదిక సమర్పించారు.

అస్సాం పర్వత ప్రాంతంలోని మిజో జిల్లా ప్రగతి

న్యూఢిల్లీ, ఫిబ్ర 11

అస్సాం రాష్ట్రంలోని పర్వత ప్రాంత లోగల మిజో జిల్లాకు అనేక విశిష్ట లక్షణాలున్నాయి. ఆ జిల్లా వైశాల్యం 8.84 చదరపు మైళ్లు. ఆ రాష్ట్రంలోని 11 జిల్లాలలోకి యిదే పెద్దది. ఈ జిల్లా జనాభా 2,66,063. జనాభా సాంద్రతచదరపు మైలుకు 38 మంది వున్నారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోకి అక్షరాస్యులు అత్యధిక సంఖ్యలోగల జిల్లా యిదే. ఈ జిల్లా జనాభాలో నూటికి 44 మంది అక్షరాస్యులు. అస్సాం మొత్తం జనాభాలో నూటికి 27 మంది, దేశం మొత్తం జనాభాలో నూటికి 24 మందే అక్షరాస్యులు ఆ జిల్లాలో ప్రతి వెయ్యి మందిలో 440 మంది అక్షరాస్యులున్నారు. ఆ ప్రతి వెయ్యి మంది స్త్రీలలో 847 మంది అక్షరాస్యులు.

మరొక విశేషమేమిటంటే ఈ జిల్లాలో పురుషులకంటే స్త్రీలు ఎక్కువ మంది వున్నారు ప్రతి వెయ్యి మంది పురుషులకూ 1009 మంది స్త్రీలున్నారు. జిల్లా మొత్తము జనాభాలో 1,88,598 మంది స్త్రీలు, 1,82,465 మంది పురుషులు వున్నారు.

పశ్చిమాన పాకిస్తాన్, తూర్పున బర్మాకు చెందిన చిన్ పర్వతాలూ, దీనికి సరిహద్దులు. పరంతా శ్రేణులు ఉత్తరం మంచి దక్షిణానికి ప్రవహిస్తున్నాయి. ఈ జిల్లా ఆర్థికంగా బాగా వెనకబడివున్న దురవస్థతోముఖాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వము 7.5 కోట్ల రూపాయల వ్యయంతో ఒక పథకాన్ని రూపొందించింది. స్థానిక ప్రజలకు ఉపాధికల్పనకు 20 లక్షల రూపాయల వ్యయంతో గ్రామ పరిశ్రమల అభివృద్ధి పథకం అమలుజరుపుతున్నారు.

అనాస, నారింజ, అరటి తోటలు అక్కడ మెండు. పళ్ళను నిలవచేసే కేంద్రాన్ని నెలకొల్పడానికి కృషి జరుగుతున్నది. స్వయం సహాయ సూత్రానికి అక్కడి ప్రజలు కట్టుబడి వున్నారు. ప్రజల శ్రమదానములో 140 మైళ్ళ పొడవురోడ్డు నిర్మించబడింది.

మిజో జాతి ప్రజలు సంతోషంగా వుంటారు. గానం,నృత్యంఅంటే వారికి ఎంతోప్రీతి. హార్మోనియం, స్పెయిన్ గిటార్ వాద్యాలు మిజోలు ఎక్కువగా వినియోగిస్తున్నారు.

.....

నారాయణమూర్తి నిరాహార దీక్షా విరమణ

హైద్రాబాద్, ఫిబ్రవరి 11

సోమవారం నుంచి నిరాహార దీక్ష ప్రారంభించిన ఆల్ సెయింట్స్ హైస్కూలు ఉపాధ్యాయుడు శ్రీ కె. నారాయణమూర్తి మేనేజిమెంటుతో కుదిరిన రాజీఫలితంగా నిన్న నిరాహార దీక్షవిరమించారు.

తెలంగాణా ఎయిడెడ్ ఉపాధ్యాయుల గిల్డుకు చెందిన శ్రీ కె.వి. అయ్యర్, శ్రీ వి. పి. రాఘవాచారి మున్నగువారు రాజీచర్చలలో పాల్గొన్నారు.

ఆల్ సెయింట్స్‌స్కూలు మాజీ డైరెక్టరుతోక్యంవల్ల యీవివాదము మొదటంగామగిసింది. వాల్గవతరగతి ఉద్యోగులకు 5 రూపాయలు అదనపు కరువు భత్యం చెల్లించారు.

.....

మూసీలోనికి నీరు నిడుదల

హైదరాబాద్, ఫిబ్రవరి 11

మహాత్మాగాంధీ అస్థికల నిమజ్జనం వార్షికోత్సవం సందర్భముగా 1965 ఫిబ్రవరి 11వ తేదీరాత్రి 11 గంటల నుంచి 12వ తేదీ ఉదయం 10గంటల వరకు ఉస్మాన్‌సాగర్ రిజర్వాయరు నుంచి మూసీనదిలోనికి నీరు వదులుతారు.

భారత వ్యవసాయ అభివృద్ధికి బాన్ సహాయం

పశ్చిమజర్మనీ నిపుణులకు ప్రత్యేక శిక్షణ

బాన్, ఫిబ్ర 11

పశ్చిమజర్మనీ శాంతిదళానికి చెందిన మొదటిజట్టువారు గత కొన్ని వారాలుగా భారతదేశంలోకృషిచేస్తున్నారు అయిదుగురు యువకులు, యువ దంపతులు అక్కడికి చేరారు. త్వరలోనే మరి అయిదుగురు జర్మన్ యువతులు కూడా చేరుతారు. 80 మంది నిపుణులతో కూడిన వరోక పెద్దజట్టు త్వరలో బయలుదేరగలదని కూడా ప్రకటించారు. భారతదేశంలో ప్రస్తుతం పనిచేస్తున్నవారు కాక, మరి42మంది ప్రత్యేకశిక్షణ పొందినవారు కూడా చేరనున్నారు. ఇదేమ తపెద్ద బృందం కాదు కాని ఇది కుటీరంఖమనే చెప్పవచ్చు.

హిమాచల్ ప్రదేశ్‌లో ఇప్పటికే చాలామంది పశ్చిమజర్మనీ నిపుణులు పనిచేస్తున్నారు. కొత్తవారు కూడా అక్కడికే చేరనున్నారు. ఈ యువకులతోమాట్లాడినప్పుడు, అభివృద్ధికి సహాయం అనేది, విస్తృతమైన కార్యరంగానికి కూడినదనే భావం కలుగుతుంది. వీరందరూ విభిన్న వృత్తులకు చెందినవారు. వీరిలో రైతులు, పశుపోషకులు మాత్రమేకాక, ఎలక్ట్రిషియనులు, ఇరిగేషన్ నిపుణులు వ్యవసాయ యంత్రాలు, ఎరువులు పాల పరిశ్రమ నిపుణులు కూడా వున్నారు.

వీరు చాలా చిన్నవారు. సగటు వయస్సు సుమారు 28 సంవత్సరాలుగావుంది. వీరందరూ వృత్తివిద్యను పూర్తిచేసి, తమతమరంగాలలో కొన్ని సంవత్సరాలు పనిచేసిన అనుభవం కలవారు. వీరినిఅభివృద్ధి సహాయకులుగా ఎన్నుకొనడం అనేది, పశ్చిమ జర్మనీ అభివృద్ధిసేవకుల సంస్థవారు, తమకు వచ్చిన వెక్కుఅర్జీలనుంచి అభ్యర్థులను ఎన్నుకొనడంతో ఆరంభం అవుతుంది. అర్జీదారులకు కావలసిన అర్హత వ్యవసాయ వృత్తిలో శిక్షణ పూర్తిచేసికొని సంవత్సరాలు ఆవృత్తిలో పనిచేసిన అనుభవాన్ని కలిగిఉండడం ఆరోగ్యం, శరీరపటిష్ఠత, సుహృద్భావ లక్షణాలు అనేవి కూడా ప్రముఖ పాత్రను నిర్వహించగలవు. ఇలాంటి వారిలో భావావేశం, త్యాగశక్తి కూడా తప్పకుండా ఉండాలి.

ఇలా ఎన్నికచేసిన యువకులను వారు విదేశాలలో చేయవలసిన పనులను గురించి ముందుగా కొన్ని వారాలు ప్రత్యేక శిక్షణ ఇస్తారు ఇదులో భారతదేశానికి వెళ్ళేవారికి గాను అయిదువారాల హిందీ భాషాబోధన జరుగుతుంది. అంతస్వల్ప వ్యవధిలో ఆభాష పూర్తిగా రాదనేది వీరు భారతదేశం చేరగానే గ్రహించగలరు. భారతీయులతో ముఖాముఖి సంభాషించడానికి వీరు ఇంకా కొన్ని వారాలు లేదా నెలలు ఆ భాషాభ్యాసము చేయవలసి ఉంటుంది. అయితే ఆ దేశానికి ముందుగావెళ్ళిన నిపుణులు ఆతర్వాత వచ్చినవారికి భాషా పరిచయము విషయంలో తగిన సహాయం చేస్తారు. (యు.పి.ఎస్)

.....

మర్పల్లి గ్రామములో కుంభాభిషేకం

హైదరాబాదు, ఫిబ్ర 11

మర్పల్లి గ్రామంలో ఆర్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి. శ్రీమతి చెన్నారెడ్డి సాంబసదాశివదేవాలయనూతనాలయ కుంభాభిషేకం యీ నెల 8వ తేదీన జరిగింది.

మద్రాసునుంచి యీ దేవాలయ నిర్మాణంకోసం శిల్పులనురావించారు. ఈ పురాతన దేవాలయాన్ని పాత పింగంతో ఇటీవల పునరుద్ధరించారు. గణపతి, నాగేంద్ర, నందివిగ్రహాలను కూడా ప్రతిష్ఠించారు.

ఈ సందర్భంలో బీదలకు అన్నదానము చేశారు. కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ భోజ్ రెడ్డి, శ్రీమతి సంగం లక్ష్మీబాయి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎస్. చెన్నారెడ్డి హాజరైనారు.

.....

ఐ జె. నాయుడు

హైదరాబాదు, ఫిబ్రవరి 11

కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ ఐ.జె.నాయుడు యీనెల 14వ తేదీన బెంగళూరునుంచి విమానంలో యిక్కడికి రానున్నారు. హోటల్ సర్చార్జ్ ధరలు, పంపిణీపై 15వ తేదీ జరిగే సభకు ఆయన హాజరవుతారు. ఫిబ్రవరి16నుంచి 18వరకు కృష్ణ, పశ్చిమగోదావరి జిల్లాలను సందర్శించి పాలకేజీ కార్యక్రమం పరిశీలిస్తారు.

అపీలులో క్రింది కోర్టు విధించిన శిక్ష త్రోసివేత

హైదరాబాద్, ఫిబ్ర 11

పశ్చిమ గోదావరి జిల్లా అడిషనల్ సెషన్స్‌జడ్జి శ్రీ వలవల సీతారామయ్య, వడవల వెంకన్న అను కాలిపట్నం వాస్తవ్యులకు విధించినయావజ్జీవశిక్షను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ మనోహర ప్రసాద్, మహమ్మద్ మిర్జా త్రోసివేశారు.

జిల్లా అడిషనల్ సెషన్స్‌జడ్జి తీర్పుపై ముద్దాయిలు హైకోర్టుకు అపీలు చేయగా అపీలులో క్రిందికోర్టు శిక్షను త్రోసివేశారు.

ముద్దాయిల తరపున అడ్వొకేట్లు శ్రీ అడివి రామారావు, కె. నగరాజారావు. ఎ.వి.రాధాకృష్ణ వాదించారు.

—

ఎగువ సభలో మెంజీస్ ప్రభుత్వం మెజారిటీ తగ్గుదల

కాన్‌బెరా, ఫిబ్ర 11

ఆస్ట్రేలియా ఫెడరల్ పార్లమెంట్ ఎగువసభ అయిన సెనేట్‌లో ప్రధాని సర్ రాబర్టు మెంజీస్ ప్రభుత్వానికి మెజారిటీ పోయింది.

జులై నుంచిపనిచేసే కొత్త సెనేట్‌కు ఓటింగ్ ఫలితాలను నిన్నప్రకటించారు ఓటింగ్ రెండు నెలల క్రితమే జరిగిదిగాని ప్రభుత్వ అభ్యర్థి పట్టుపట్టడమువలన మళ్ళీ లెక్కింపు జరిగింది. ఈ లెక్కింపులో ప్రభుత్వము మెజారిటీ కోల్పోయింది.

.....

మద్రాసు రాష్ట్రంలో పాఠశాలల మూసివేత

మద్రాసు, ఫిబ్రవరి 11

మద్రాసు ప్రభుత్వము ఈనెలాఖరు వరకు రాష్ట్రములోని అన్ని కళాశాలలుపాఠశాలలుమూసివేస్తూ ఉత్తరువు జారీ చేసింది. మద్రాసు విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌తో మాట్లాడిన పిదప ముఖ్యమంత్రి ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. మద్రాసు ప్రభుత్వము ఈనెల 12, 13 తేదీలలో జరుగవలసిన పంచాయత్ అధ్యక్షుని ఎన్నికలు గూడా వాయిదా వేసింది.

—

ఉత్పత్తి శక్తి పెంపుదల కృషి

కేంద్ర సంస్థ అవశ్యకమని

ప్రత్యేక గోష్ఠిలో ఉద్ఘాటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

ఉత్పత్తి శక్తి పెంపుదల కృషిలో సహాయపడే కేంద్ర సంస్థ ఒకటి అవసరమని బిర్లా గ్రూప్ చైర్మన్ శ్రీ ఎన్నూర్ ఇక్కడ ప్రారంభమైన గోష్ఠిలో సూచించారు. రక్షణ మంత్రిత్వశాఖ పరిశోధనా విభాగం ప్రధాన కంట్రోలరు మేజరు జనరల్ జె ఆర్. శానంసన్ పరిశోధనా వ్యవహారాలను గురించి యిక్కడ జరుగుతున్న గోష్ఠికి అధ్యక్షత వహించారు. కృషి పరిశీలనా ప్రవీణులూ, పరిశోధనలు జరిపే శాస్త్రవేత్తలు, మేనేజిమెంటు వ్యవహారాల సలహాదార్లూ పైన పేర్కొన్న సంస్థలో పరస్పర సహకార సమన్వయాలతోకృషిచేయాలనికూడా ఆయన సూచించారు. మధ్యాహ్నం జరిగిన సమావేశానికి రక్షణ మంత్రిత్వశాఖ శాస్త్ర విషయాల సలహాదారు డాక్టర్ కె.ఎస్. భగవతం అధ్యక్షత వహించారు. ఈ గోష్ఠిని ప్రణాళికా రచనా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా ప్రారంభించారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 250 మంది శాస్త్రవేత్తలు యీ గోష్ఠికి హాజరైనారు

.....

మద్రాసుకు కేంద్ర ఆర్థిక మంత్రి ప్రయాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

మద్రాస్ రాష్ట్రములో హిందీ వ్యతిరేక ఆందోళనవల్ల ఏర్పడిన పరిస్థితిని స్వయముగా పరిశీలించుటకు కేంద్రవార్థికమంత్రి శ్రీ టి.టి. కృష్ణమాచారి నేటి మధ్యాహ్నము విమానములో మద్రాసుకు బయలు దేరారు. ఒకటి రెండు రోజులలో వీరు ఢిల్లీకి తిరిగి వస్తారు మద్రాసుకు బయలు దేరేముందు కృష్ణమాచారి, ప్రధాని శాస్త్రిని కలిశారు.

—

కులీకుతుబ్ షా జన్మదినోత్సవాలు

హైదరాబాద్, ఫిబ్ర 11

సుల్తాన్ మహ్మద్ కులీకుతుబ్ షా 868వ జన్మదినోత్సవము ఫిబ్రవరి 18 నుంచి 15 వరకు జరుగుతుంది.

హైదరాబాద్ నగరాన్ని నిర్మించి ఆంధ్ర సంస్కృతిని ప్రోత్సహించినవాడు కులీకుతుబ్ షా. కుతుబ్ షాహి వంశంలో యీయన 5వ రాజు.

హోం మంత్రి మీర్ అహ్మదలీఖాన్ గోల్కొండలోని సుల్తాన్ మహ్మద్ కులీకుతుబ్ షా సమాధివద్ద ఈ ప్రారంభోత్సవం చేస్తారు.

మద్రాసురాష్ట్రంలో పలుచోట్ల రైళ్ళబండ్ల ఆపివేత

ఒక కోచికి నిప్పంటింపు, విద్యార్థులపై బెత్తపు ఛార్జి

మద్రాస్, ఫిబ్ర 11

హిందీ వ్యతిరేక ఉద్యమంలో భాగముగా వివిధ ప్రదేశాలలో విద్యార్థులు రైళ్ళ ఆపడముతో దక్షిణ రైల్వేపై రైలుబండ్ల రాకపోకలకు అంతరాయ మేర్పడింది.

నేడు విద్యార్థులు పోస్టాఫీసుల ముందు పికెటింగ్‌సుమారు రైళ్ళను ఆపివేయడం ప్రారంభించారు. ఎగ్మూర్ రైల్వేస్టేషన్ ముందు ప్రోగయిన విద్యార్థుల చెదరగొట్టడానికి పోలీసులు బెత్తపుఛార్జి చేశారు. పలువురు విద్యార్థులను అరెస్టు చేశారు.

కోయంబేడ్ రోడ్డు సమీపములోగల నాపియర్ పార్కువద్ద పోలీసులు 50 మంది విద్యార్థుల అరెస్టు చేశారు. విద్యార్థిప్రదర్శకులు ప్రజలనుహర్తాళ్ జరుపవలసినదిగా కోరారు. దుకాణాలు, వ్యాపార సంస్థల మూసివేతకోసం దోచివేస్తామని బెదిరించారు. మద్రాస్ నగరం మరియు పరిసరాలలోని ప్రభుత్వ సంస్థలు రైల్వే బ్రిడ్జిల రక్షణకు ప్రత్యేక సాయుధ పోలీస్ ఉంచబడినది. మీనంబాకం విమానాశ్రయానికి కూడా రక్షణ కల్పించబడినది.

మద్రాస్ సెంట్రల్ స్టేషనుకువచ్చే రైళ్ళన్నీ ఆలస్యంగా వస్తున్నాయి. రైలుపట్టాలపై హిందీ వ్యతిరేక నినాదాలు వ్రాశారు. విద్యార్థులు రైలుపట్టాలపై కూర్చొని రైళ్ళను ఆపివేస్తున్నారు.

తంజూర్‌కు మూడుమైళ్ళ దూరములోగల రెడ్డిపాళయంవద్ద విలిపురం నార్త్ జూర్ ప్యాసెంజరు రైలును జనం ఆపివేశారు. పరియాడీకులనందరినీ దింపివేసి ఒక కోచ్‌కు నిప్పంటించారు, మరో పెట్టెను చెడగొట్టారు.

—

భారత వాద్య పరికరాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

హోలండులోని భారత రాయబారి, శ్రీ సిన్హా రాటర్ డామ్ మ్యూజియంకు భారత ప్రభుత్వం తరపున భారతీయ వాద్య పరికరాలను బహూకరించారు. ఆ పరికరాలివి: తంబురా, సితార్, సారంగి. రాటర్ డామ్ పురపాలక సంఘంలో సాంస్కృతిక వ్యవహారాలు చూసే సభ్యురాలు, కుమారి జీరెన్ బెర్డ్ యీ బహూకరణను స్వీకరించారు.

—

నగరంలో నియోజకవర్గాల పునర్విభజన

హైద్రాబాదు, ఫిబ్రవరి 11

ముషీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం మినహా నగరంలోని మిగిలిన 9 అసెంబ్లీ నియోజకవర్గాలను పునర్విభజించినట్లు తెలుస్తున్నది.

సుల్తాన్ బజార్ నియోజకవర్గాన్ని మహారాజ్‌గంజ్ నియోజకవర్గం అని పిలుస్తారు.

బైగాబాద్, గగన

భారత దేశంలో చమురు నిక్షేపాలు

—ప్రీతమ్‌సింగ్ మాన్‌చందా

1933లో జవహర్‌లాల్ నెహ్రూ తమ "ప్రపంచ చరిత్ర"లో ఇలా వ్రాశారు: "చమురికీ, పెట్రోలుకీ ప్రధాన్యత పెరుగుతోంది, అది సామ్రాజ్యవాద విధానాలలో మార్పును తీసుకు వస్తోంది. నిజానికి అధునిక సామ్రాజ్యవాదము ఒక్కొక్కప్పుడు "ఆయిల్ ఇంపీరియలిజం" అని పిలువబడతోంది.

ప్రపంచంలో నూనె లభించే ప్రాంతాల విషయములో ఇది నిజమే. చమురు దొరికే దేశాలలో చమురు కంపెనీలు, ప్రభుత్వాలకు లతీతులయిన ప్రభుత్వాలు గా వున్నాయి. ఆ కంపెనీల ఇష్ట ప్రకారం ప్రభుత్వాలు నెలకొల్ప బడుతున్నాయి; కూలదోయ బడుతున్నాయి. ఆ కంపెనీల చేతనే ఆర్థిక వ్యవస్థలు నిర్మింపబడుతున్నాయి. నాశనం గ ంపబడుతున్నాయి.

"చమురుసామ్రాజ్య వాదం"లో ఇది ఒక అంశం మాత్రమే. రెండవది చమురును దిగుమతి చేసుకునే దేశాలను అది తన ఇష్టము వచ్చినట్లు శేదించి దోచుకుంటోంది. ఒక్కొక్క సంవత్సరమే గడిచిన కొద్దీ ప్రతి దేశ జీవితములోనూ చమురు ప్రాధాన్యత హెచ్చుతోంది. చమురు సరఫరాకాకుండా బిగించడం ద్వారా అంతర్జాతీయ వ్యాపార కూటములు ఏ ప్రభుత్వాన్ని అయినా సరే కాళ్ళ బేరానికి రప్పించ గలవు.

భారత దేశానికి స్వాతంత్ర్యం లభించేటప్పటికి దేశంలో ఒకే ఒక చమురు ఉత్పత్తి ప్రాంతంవుండేది. అదే అస్సాంలోని దిగ్బోయ్. అది సాలుకు 5 లక్షల టన్నుల కూడ్ ఆయిల్‌ను ఉత్పత్తి చేస్తూ వుండేది. అదే సమయంలో దేశానికి 25 లక్షల టన్నుల కూడ్ ఆయిల్ అవసరం వుండేది. 1960 నాటికి దేశంలో చమురు వాడకం ఎన్నో రెట్లు ఎక్కువ అయి ది. తత్ఫలితముగా భారత దేశం ఇతర దేశాల నుండి నూనె దిగుమతి కోసం సాలీనా 70నుండి100 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసి వచ్చింది.

ఈ సందర్భంలోనే కీర్తి శేషులయిన భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ భారత దేశము చమురు విషయంలో అనుసరించవలసిన విధానాన్ని రూపొందించారు. అయనిలా అన్నారు: "మన దేశంలోనే చమురు ఎక్కడ దొరుకుతుందో తెలుసుకోవడం, దాని ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చడము. చమురు కోసం ఇతర దేశాలపయి ఆధారపడకుండా స్వతంత్రంగా వుండటం మన కర్తవ్యం".

తొలి విజయాలు

కాని భారత దేశంలో నూనె ఎక్కడ దొరుకుతుంది? చాలామంది విదేశీ నిపుణుల అభిప్రాయములో భారత భూమిలో చమురుఎక్కువ లేదు. 1958లో భారత దేశంలో చమురు కోసం సర్వే జరిపిన ఒక విదేశీ నిపుణుడు, "ఆయిల్ అండ్ గ్యాస్" అనే అమెరికన్ పత్రికలో వ్యాసం వ్రాస్తూ భారత దేశంలో ఏ ప్రాంతంలోనూ కూడా తగినంత చమురు దొరికే ఆశలు లేవు అన్నాడు, కాని భారతప్రభుత్వంచే ఆహ్వానింపబడిన సోవియట్ నిపుణుల అభిప్రాయం అందుకు పూర్తి విరుద్ధంగా వుంది. చమురు దొరికే మండలం ఇరాన్ నుంచి బర్మా వరకూ వ్యాపించి వుందని అందుచేత ఆ మండలం కిందికి వచ్చే భారత దేశంలో కూడా చమురు సమృద్ధిగా లభించక పోవడానికి కారణం లేదనీ వారి అభిప్రాయం. వారి జోస్యం సరియైనదేనని రుజువయింది, 1958 సెప్టెంబరు నెలలో కాంబేలో నూనె నిక్షేపాలు కనుగొనబడ్డాయి. (తరువాతి పరిశోధనలలో అక్కడ నూనెకంటే ఖనిజ వాయువే ఎక్కువగా లభిస్తుందని తెలిసింది). 1960 మే నెలలో అంక్లేశ్వర్ వద్ద 1960 జూలయిలో కలోల్ వద్ద, 1960 డిసెంబరులో రుద్రసాగర్ (అస్సాం) వద్ద, 1964 ఆగస్టులో జాక్వా (అస్సాం) వద్ద చమురునిక్షేపాలుకనిపెట్టబడ్డాయి.

సోవియట్ నిపుణులు ఈ కొత్త చమురు నిక్షేపాలను కనిపెట్టడమే గాక, 70 లక్షల టన్నుల నూనె కంటె ఎక్కువ రిజర్వులు వుండవని భావించబడే దిగ్బోయ్, సహార్కాటియా (అస్సాం) ప్రాంతములో 4 కోట్ల టన్నులు రిజర్వులున్నాయని కూడా తెలుసుకున్నారు.

చమురు విషయంలో స్వయం పోషకత్వాన్నిలక్ష్యా సాధించ వలసి వున్నప్పటికీ భారత-సోవియట్ నిపుణులు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. అంక్లేశ్వర్‌లో చమురు లభిస్తుదని తెలుసుకున్న 14 నెలలలోనే అక్కడ చమురు ఉత్పత్తి ప్రారంభింప బడింది. రోజుకు 200 టన్నుల ఉత్పత్తితో ప్రారంభమయిన అంక్లేశ్వర్ చమురు పరిశ్రమ ఇప్పుడు రోజుకు 2,00 టన్నుల చమురును ఉత్పత్తి చేస్తోంది. అంతర్జాతీయ మార్కెటులో ఇప్పుడు కూడ్ ఆయిల్ కున్న ధర ప్రకారం (టన్ను 82 రూ.లు) అంక్లేశ్వర్ పరిశ్రమ రోజుకి 18 లక్షల 46 వేల రూపాయల విదేశీ మారకాన్ని పొదుపు చేస్తూంది.

అభివృద్ధికి మంచి అవకాశాలున్నాయి

భారత దేశంలో చమురు నిక్షేపాలను కనిపెట్టడానికి మంచి అవకాశాలున్నాయి. భారత దేశంలో భూగర్భ పరిశోధనలు జరిపిన సోవియట్ నిపుణుల అభిప్రాయము ప్రకారం ఇక్కడ నూనె నిక్షేపాలుండడానికి ఎక్కువ అవకాశం వుంది.

ఉదాహరణకు ఎకడమీషియన్, ఎ. త్రోఫిముక్ భారత దేశంలో ముఖ్యంగా పశ్చిమప్రాంతంలోనూ గంగానది లోయలోనూ చాలా చోట్ల నూనె దొరుకుతుందనే అభిప్రాయం వెల్లడించారు.

సోవియటు అనుభవాన్ని బట్టి హిమాలయపర్వతాలకు దక్షిణాన ఉన్న ప్రాంతంలో చమురు సమృద్ధిగా లభించే ప్రదేశాలున్నాయని గట్టిగాచెప్పవచ్చు. యూరల్ పర్వతాలలోను, సయిబీరియాలోను జరిపిన పరిశోధనలలో సోవియటు నిపుణులకు భారతదేశంలో హిమాలయాలకు దక్షిణాన వున్నలాంటి భూమి పొరలలాంటివే కనిపించాయి. అటువంటి ప్రదేశాలలో నూనె దొరకదని చాలా కాలంగా భావిస్తబడుతూ వుండేవి. కాని సోవియటు నిపుణులు అవలంబించిన పరిశోధనపద్ధతులు, సోవియటు భూగర్భ శాస్త్రజ్ఞులూ ఇంజినీర్లూ అభివృద్ధి చేసిన డిల్లింగు పద్ధతులూ అలాంటి ప్రదేశాలలో నూనె నిక్షేపాలను తవ్వితీయడంలో అద్భుతమయిన విజయాలను సాధించాయి.

భారత ప్రభుత్వపు చమురు, ఖనిజ వాయు కమీషన్‌లో చాలా సంవత్సరాల నుంచి పనిచేస్తూన్న సోవియటు నిపుణుడు డా॥ కాలినిన్ అభిప్రాయంప్రకారం చమురు లభించడానికి కావలసిన భూగర్భ పరిస్థితులన్నీ భారత దేశములో వున్నాయి. అయన అభిప్రాయములో గంగా మయిదానములో ఎక్కువ నూనె లభించవచ్చు.

అవేగాక బంగాళాఖాతములోనూ, అరేబియా సముద్రములోనూ తీరానికి దగ్గరలో చమురు లభిస్తుందని తెలుసుకోబడింది. అక్కడ తీరానికి దగ్గరలో సముద్రపు అడుగున చమురు, ఖనిజ వాయువు వున్నాయని తెలిపే మట్టి పేరుకుని ఉంది. సోవియటు నిపుణుల అభిప్రాయములో యీ మట్టు, మెక్సికో సముద్ర శాఖలో వుండే మట్టును చాలా వరకు పోలి వుంది. ప్రపంచంలో నూనె సమృద్ధిగాలభించేప్రాంతాలలో మెక్సికో సముద్ర శాఖ ఒకటి. ఈ సందర్భములో బంగాళాఖాతములోనూ, అరేబియా సముద్రంలోనూ, సోవియటు సిస్మిక్ నౌక "ఎకడమికు ఆర్కాంజిలిస్కీ" జరిపిన పరిశోధనలు సోవియటు నిపుణుల అభిప్రాయము సరియైనదేనని ఋజువు చేశాయి. భారతదేశంలో చమురు లభించే ప్రాంతాలు సముద్రంలోకి కూడా వ్యాపించి వున్నందు వలన దాని కోసం తీవ్రమయిన పరిశోధన జరగాలని కూడా డా॥ కాలినిన్ చెప్పారు.

ఇటీవల సోవియటు నిపుణులు అండమాన్, నికోబార్ దీవులలో ప్రాథమిక సర్వే జరిపారు. ఆ దీవులలో కూడా చమురు,ఖనిజవాయువు నిక్షేపాలు దొరుకుతాయని వారెంతో ఆశతో వున్నారు. ఆ ప్రాంతాన్ని సర్వే చేసి వచ్చిన తరువాత డా॥ కాలినిన్ ఆ దీవులలో చాలా మంచి చమురు నిక్షేపాలున్నాయనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఇంకా విస్తృతమయిన సర్వే జరుపవలసిన అవసరం వుంది.

చమురు కోసం జరిపిన పరిశోధనలో భారత దేశం ఇంతవరకు అదృష్టవంతురాలనే చెప్పాలి. గుజరాత్ ప్రాంతంలో తవ్వబడే నూనె బావులు ప్రపంచములోని ఉత్తమమైన బావులలో కొన్ని అవుతాయి. కాని భవిష్యత్తులో భారత దేశం పరిశోధనను తీవ్రం చేయాలి. ఎక్కువ నూనె బావులు తవ్వాలి. సోవియటు భూగర్భ శాస్త్రజ్ఞుడయిన ఎకడమీషియన్ బోగ్దనోవ్ ఇటీవల "సోవియటు భూమి రౌండ్ టేబుల్" సమావేశంలో చెప్పినట్లు ఒక ప్రాంతంలో నూనె దొరుకుతుందా లేదా అని తెలుసుకోడానికిముందు వేలకొలది రంధ్రాలు వేసి చూడాలి. కాని ఒక విషయం మాత్రం నిజం. ఇదివరలో వున్న అభిప్రాయాలకు భిన్నముగ భారత దేశములో నూనె లభించే ప్రాంతాలు చాలా వున్నాయనిసోవియటు నిపుణులూ, వారితో కలిసి పనిచేస్తున్న భారతీయ మిత్రులూ ఋజువు చేశారు. ఇటీవల జరిగిన భారత-సోవియట్ సంయుక్త పరిశోధనలు నూనె లభించే ప్రాంతాలను మరింత విస్తృత పర్చాయి. ఈ అనుభవాన్నంతనీ భారత దేశమే వినియోగించుకోవాలి.

ఆహార సమస్యలకు రేషనింగ్ పరిష్కారం కాదు

నెల్లూరులో కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డి వివరణ

నెల్లూరు, ఫిబ్రవరి 11

దేశం ఎదుర్కొంటున్న ఆహార సమస్యలకు రేషనింగ్ పరిష్కార మార్గంకాదని కేంద్ర ఉక్కు గనుల శాఖ మంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి ఇక్కడ అన్నారు ప్రజలకు రేషనింగు ఇష్టం ఉండదనీ 1952లో ఆంధ్ర ఎన్నికలందు అనిపయాన్ని ప్రజలే ఋజువు చేశారనీ ఆయన ప్రస్తావించారు.

గత ఆదివారమునాడు శ్రీ సంజీవ రెడ్డి స్థానిక మహిళాకళాశాల భవనములో శ్రీమతి దొడ్ల కౌసల్యమ్మ చిత్రపటాని, ఆవిష్కరించారు. ఆయన మూతన భవనానికి శంకుస్థాపన కావించారు కూడా. కళాశాలను ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి కూడా హాజరయినారు.

శ్రీ సంజీవరెడ్డి ప్రసంగిస్తూ 18 సంవత్సరాల స్వాతంత్ర్య కాలములోనూ దేశం ఆహారసమస్యను పరిష్కరించుకోజాలక పోయినదనీ, ఆహారోత్పత్తిని అధికం కావించేందుకు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సహకార్యతో కూడిన సహకారకృషి అవసరమనీ అన్నారు. ప్రభుత్వ నిర్వహణలోని విద్యా సంస్థలు ప్రయివేటు విద్యాసంస్థల వలె ఫలితాలు సాధించ లేకున్నందు కాయన విమర్శించారు. ....—

కైరాన్ హంతకులకై అన్వేషణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

ప్రకాష్‌సింగ్ కైరాన్ ఢిల్లీలో ఉన్నప్పుడు అతని ఇంటిచుట్టుపట్లఅనుమానాస్పదమైనస్థితిలో తిరిగినవ్యక్తిని పోలీసులుగుర్తించారు. ఈతనుకైరాన్ హత్యానంతరం ఆప్రాంతంలో కన్పించ లేదట.

పోలీసులకు విడిచివేయబడినకారు ఒకటి దొరికిందని ఆకారునుంచి కొన్ని పత్రాలు స్వాధీనంచేసుకోబడినవని బుధియానుండి తెలుస్తున్నది.

సముద్ర శాఖ ఒకటి. ఈ సందర్భములో బంగాళాఖాతములోనూ, అరేబియా సముద్రంలోనూ, సోవియటు సిస్మిక్ నౌక "ఎకడమికు ఆర్కాంజిలిస్కీ" జరిపిన పరిశోధనలు సోవియటు నిపుణుల అభిప్రాయము సరియైనదేనని ఋజువు చేశాయి. భారతదేశంలో చమురు లభించే ప్రాంతాలు సముద్రంలోకి కూడా వ్యాపించి వున్నందు వలన దాని కోసం తీవ్రమయిన పరిశోధన జరగాలని కూడా డా॥ కాలినిన్ చెప్పారు.

ఇటీవల సోవియటు నిపుణులు అండమాన్, నికోబార్ దీవులలో ప్రాథమిక సర్వే జరిపారు. ఆ దీవులలో కూడా చమురు,ఖనిజవాయువు నిక్షేపాలు దొరుకుతాయని వారెంతో ఆశతో వున్నారు. ఆ ప్రాంతాన్ని సర్వే చేసి వచ్చిన తరువాత డా॥ కాలినిన్ ఆ దీవులలో చాలా మంచి చమురు నిక్షేపాలున్నాయనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఇంకా విస్తృతమయిన సర్వే జరుపవలసిన అవసరం వుంది.

చమురు కోసం జరిపిన పరిశోధనలో భారత దేశం ఇంతవరకు అదృష్టవంతురాలనే. చెప్పాలి. గుజరాత్ ప్రాంతంలో తవ్వబడే నూనె బావులు ప్రపంచములోని ఉత్తమమైన బావులలో కొన్ని అవుతాయి. కాని భవిష్యత్తులో భారత దేశం పరిశోధనను తీవ్రం చేయాలి. ఎక్కువ నూనె బావులు తవ్వాలి. సోవియటు భూగర్భ శాస్త్రజ్ఞుడయిన ఎకడమీషియన్ బోగ్దనోవ్ ఇటీవల "సోవియటు భూమి రౌండ్ టేబుల్" సమావేశంలో చెప్పినట్లు ఒక ప్రాంతంలో నూనె దొరుకుతుందా లేదా అని తెలుసుకోడానికిముందు వేలకొలది రంధ్రాలు వేసి చూడాలి. కాని ఒక విషయం మాత్రం నిజం. ఇదివరలో వున్న అభిప్రాయాలకు భిన్నముగ భారత దేశములో నూనె లభించే ప్రాంతాలు చాలా వున్నాయనిసోవియటు నిపుణులూ, వారితో కలిసి పనిచేస్తున్న భారతీయ మిత్రులూ ఋజువు చేశారు. ఇటీవల జరిగిన భారత-సోవియట్ సంయుక్త పరిశోధనలు నూనె లభించే ప్రాంతాలను మరింత విస్తృత పర్చాయి. ఈ అనుభవాన్నంతనీ భారత దేశమే వినియోగించుకోవాలి.

విజ్ఞాన వాహిని

ఇతర గ్రహాలలో జీవితం వుందా?

—శ్రీ వరిగొండ రామచంద్రరావు

భూమిమీద గాక ఇతర గ్రహాలల్లో జీవితంవుందా అన్నప్రశ్న ఆశ్చర్య దాయకమేగాక, సర్వజ్ఞులైన శాస్త్రవేత్తలకుగూడా ఒక క్లిష్ట సమస్యయనుట నిస్సందేహము. అవేగాక, ఈ సమస్యను ఊహ మాత్రమున పరిష్కరించుట దుస్సాధ్యము.

జీవితం అనగా మనకు తెలిసిన జీవితం, కొన్ని అనువైన పరిస్థితులపై ఆధారపడియున్నది. వాటిలో అతి ముఖ్యమైనవి; గ్రహముమీది ఉష్ణోగ్రత మరియు వాతావరణ ప్రకృతి. జీవితమునకు ద్రవరూపములోనున్న నీరు, వాయురూపములోనున్న గాలి, వాద్దురద్దులలోను దు ఉష్ణోగత ఎంతయో అవసరము. మరియు గ్రహమునకు సూర్యునికిగల మధ్యదూరము జీవితమునకు పట్టుకొమ్మ. సూర్యుడు గ్రహమునకు ఒక పరిమితిదూరములో నున్నప్పుడే ఆ గ్రహముపై జీవితము డుటకు అనుకూల పరిస్థితులేర్పడును. అట్లుగాక సూర్యుని దూరము ఎక్కువైన గ్రహముపైని జీవాణువులు గడ్డకట్టిపోవును. లేక అతి సమీపమైన ఉష్ణాధికమువలన జీవాణువులు నశించిపోవును. అదృష్టవశాత్తు,భూమి సూర్యునికి పరిమితి దూరములో నున్నందువలన మనము తగినంత వేడిమి, వెలుగు పొందుచూ జీవించగలుగుచున్నాము.

భౌతిక పరిస్థితులు అనుకూలముగా నున్న మాత్రాన జీవితముండుటకు అవకాశము వున్నదా అని గూడా ప్రశ్నించవచ్చు. ఈ ప్రశ్నకు సరియైన ఆలాబు చెప్పుట చాలా కష్టము. కానీ మన మెరిగిన జీవితము ఇట్టి పరిస్థితులు లేకున్న దుర్లభము అని ఖచ్చితముగా చెప్పనగును. కావున, ఒక గ్రహముపై జీవితముండవలసిన వాతావరణము అనుకూలముగాను, నీరు ద్రవరూపములోను, ఉండవలెననుట సుస్పష్టముగదా!

మన గ్రహమును ఆవరించియున్న వాతావరణపు పొర వాయువులమిశ్రమ మనుట జగద్విదితమే! కానీ, ఇతర గ్రహముల చుట్టూనున్న వాతావరణము ఎలాంటిదో తెలిసికొనుట ముఖ్యము. మున్ముందు, ఇతర గ్రహములు వాతావరణముచే ఆవరింపబడియున్నదా అన్న సందేహము గూడా స్ఫురించును. పైన సందేహములు నివారించుకొనుటకు ముందు "వాతావరణము" గూర్చి కొంత తెలిసికొనుట అవసరము.

వాయువులతో గూడిన ఎట్టి వాతావరణమైనను ఎల్లప్పుడు తప్పించుకొని పారిపోవుటలకు ప్రయత్నించుచుండును. అని దాని సహజలక్షణము. కానీ, గ్రహము యొక్క గురుత్వాకర్షణశక్తి దానిని బంధించుచుండును. గురుత్వాకర్షణశక్తి యెక్కువగా గల గ్రహమునుండి వాతావరణం తప్పించుకొనిపారిపోవుటఅసాధ్యము. తప్పించుకొనెడి శక్తి గ్రహముమీది ఉష్ణోగ్రత మీదను, వాతావరణములోని అణువుల బరువుమీదను ఆధారపడి యుండును. ఉష్ణోగ్రత ఎక్కువయినకొలది అణువుల వేగము కూడా యెక్కువగుచుండును. ప్రతిగ్రహము యొక్క వాతావరణమునకు పరిమితి వేగము కలదు. దీనినే 'బంధవిముక్త వేగము" అందురు. ఒక్క అణువుయొక్క వేగము "బంధవిముక్త వేగమును" అధికమించినపుడు అది గ్రహమును విడిచి రోదసిలోనికి స్వేచ్ఛావిహారముచేయును. భూమిని ఆవరించియున్న వాతావరణ బంధవిముక్తవేగము 1 సెకనుకు 7 మైళ్ళు అనగా, మన వాతావరణములోని అణువులవేగము సెకను 1 టికి 7 మైళ్ళు అతిక్రమించిన వాతావరణము భూమిని వదలి మనల మారణహోమము చేయును. పై విధముగానే సూర్య, గురు,చంద్ర, అంగారక గ్రహముల వాతావరణముల బంధవిముక్త వేగములు వరుసగా సెకను ఒకటికి 888 మైళ్ళు, 37 మైళ్ళు 1 5 మైళ్ళు 1.5 మైళ్ళు.

గ్రహములచుట్టూ వాతావరణము కలదా అన్న ప్రశ్నను పరిశీలించెదము ఒక గ్రహముమీది వాతావరణ బంధవిముక్త వేగము గ్రహము ఉష్ణోగ్రత ఆధారముతో సులభముగా గణన చేయవచ్చును. అట్టి గణన ఆధారముగా బుధ గ్రహముమీది వాతావరణము ఎప్పుడో తప్పించుకొని పారిపోయి వుండవలెనని తేలినది. అదే విధముగా చంద్రునిచుట్టు ఆవరించియున్న వాతావరణముగూడా కొన్ని కోట్ల సంవత్సరములక్రితమే తప్పించుకొనిపోయినదని నిశ్చయమైనది. కానీ ప్రస్తుతము చంద్రుని చుట్టూరా ఏదైన కొంత వాతావరణము వుండవచ్చునని యు, అట్లువున్ననూ, అది మానవ జీవితమును పోషించలేకయు ఋజువైనది. సూర్యునికి ఎక్కువ దూరములోనున్న గ్రహము మీది ఉష్ణోగ్రత చాలా తక్కువ. వాటిపైని వాతావరణము గడ్డకట్టి యుండుమ. అనగా వాటిపై ఎలాంటి జీవితము నుండుటకు ఆధారములు లేవు. సౌర కుటుంబములో ఇక మిగిలిన గ్రహములు రెండు మాత్రమే! అవి శుక్ర, అంగారక గ్రహములు.

భూమి, శుక్రులు సౌర కుటుంబములో కవల పిల్లలుగా పరిగణింపబడుచున్నవి. ఆకారములో, ఘన పరిమాణములో, బరువులో శుక్రగ్రహము భూమిని మమ్మార్తుల పోలియున్నది. మరియు మన వాతావరణమును పోలియున్నది. కానీ శాస్త్ర పరిశోధనకు బట్టి, దానియందు నీటి ఆవిరి, ప్రాణవాయువు లేనట్లు రూఢిఅయినది ప్రాణ వాయువు లేని వాతావరణములో ప్రాణులు ఎట్లు జీవింపగలవు?

ఇక మిగిలినది అంగారక గ్రహము దూరదర్శిని ద్వారా అంగారక గ్రహమును పరిశీలించిన యెడల దాని ఉత్తరార్థ గోళమునందు గోధుమ వర్ణముగల ప్రదేశములు చాలా కనబడును. దక్షిణార్థ గోళమునందు 'ఆకాశనీలి' వర్ణముగల ప్రదేశములు కనబడును. గోధుమ వర్ణముగల ప్రదేశము అంతయు సారవంతమైన భూభాగమనియు, నీలి వర్ణముగల ప్రదేశము సరస్సులు, సముద్రములై వుండవలెనని ఊహింపబడుచున్నది. అదియేగాక ఒకవలలోని చారములవలె చాలా సరళ రేఖలు గూడా కనిపించును, వాటిని" కాలువలు" అందురు. ఆ రేఖలు చక్కగా నున్నందువలన అవి ప్రకృతి సిద్ధములు గావనియు, అచ్చటి ప్రజలచే వ్యవసాయ సౌకర్యముల కొరకు నిర్మింపబడి యుండవలెనని శాస్త్రజ్ఞులు తలచుచున్నారు. ఇన్ని అనుకూలపరిస్థితులు ఉన్నప్పటికీ, అంగారకగ్రహముపైని వాతావరణ పరిస్థితులు మనుష్యులు నివసించుటకు అనుకూలముగా లేవు. అత్యల్ప వాతావరణం చాలా పలచన, మరియు ఉష్ణోగ్రత మంచు ఉష్ణోగ్రతకన్నా తక్కువ. అట్టి వాతావరణములో మనము జీవింపలేము. కానీ, ఆ వాతావరణమునకు తగినట్లు ప్రకృతిసిద్ధముగా ఇంద్రియములు పొందుపరచబడిన జీవులు నివసించు చుండవచ్చును. అంగారక గ్రహవాసులను 'మార్షియ'ను లనవచ్చును, వారుమనకన్న తెలివిగల వారై వుండినను ఆశ్చర్యపడ నవసరం లేదు!

హిందీవ్యతిరేకోద్యమం:

తిరుపతిలో లాఠీఛార్జి, బాష్పవాయుప్రయోగం

హైద్రాబాదు, ఫిబ్ర 11

హిందీ వ్యతిరేకోద్యమ సందర్భముగా ప్రదర్శనలుజరుపుతున్న విద్యార్థులగుంపుల్ని చెదరగొట్టడానికి నిన్న తిరుపతిలో పోలీసులు రెండు సార్లు బాష్పవాయు ప్రయోగంచేసి మరోసారి లాఠీచార్జీ జరిపినట్లు ఇక్కడికి వార్త చేరింది. ఈ సంఘర్షణలో అర్గురు పోలీసులు, అర్గురువిద్యార్థులు గాయపడ్డారు.

అన్ని శాలేజీలు, హాస్టళ్ళు నిరవధికముగా మూసివేస్తూ శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ఉత్తర్వులు జారీచేశారు.

గతరాత్రి విద్యార్థుల ఊరేగింపు ఒక పోలీసుస్టేషన్ సమీపాన నిలిపివేయబడింది, 14 గురు విద్యార్థులు నిర్బంధింపబడ్డారు. వైస్‌చాన్సలర్ తదితరుల జోక్యంతో ఆ విద్యార్థులు విడుదల కావించబడ్డారుకూడా. అయినా విద్యార్థులుతమ మీద పోలీసులపై రాళ్ళు రువ్వారు. అర్గురు పోలీసులు గాయపడ్డారు. విద్యార్థుల్ని చెదరగొట్టడానికి లాఠీచార్జీ, బాష్పవాయు ప్రయోగాలు జరిగాయి. నేడు 600 మంది ఆర్ట్సుకాలేజి విద్యార్థులు హైస్కూల్‌లోనికి జొరబడి అక్కడి విద్యార్థుల్ని ఊరేగింపులో చేర్చడానికి ప్రయత్నించారు. పోలీసులు వచ్చి విద్యార్థుల్ని హైస్కూలులోనికి వెళ్ళనివ్వలేదు మధ్యాహ్నం 3 గంటలకు వెయ్యిమంది రైలులైనుమీద, లెవెల్ క్రాసింగ్ వద్ద చేరి రైళ్ళను ఆపివేయాలని ప్రయత్నించారు. పోలీసుల్ని చూసివిని రైలుస్టేషన్‌లోకి వెళ్ళారు. అక్కడ బెలిగాళ్ళ తీగెలు తెంచి, సిగ్నల్స్ క్రిందికిదించారు పోలీసులు రాగా వారిపై రాళ్ళు రువ్వబడ్డాయి. పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

పరిశీలన వలన తెలినది ఏమనగా, సౌర కుటుంబములోని గ్రహములలో ఒక్క అంగారక గ్రహముపైతప్ప మిగిలిన గ్రహములపై మనకు ఎరుక ఉన్న జీవరాసులు నివసించుటకు అనుకూల పరిస్థితులు లేవు. మనకుకోట్లాది మైళ్ళదూరములోనున్న ఇతరకుటుంబగ్రహములలో జీవితము డినను ఉండవచ్చును. మన వలెనే వారు గూడా 'భూమి' పై జీవితము ఉన్నదా అని పరిశోధించుచుమండవచ్చును, స్పుత్నిక్ యుగములో అంతర్గ్రహయాన ప్రయత్నములు జరుగుచున్నవి. కావునమానవులు త్వరలోనే మార్షియనుల కరస్పర్శల నందుకొందురని ఊహింతము గాక!

కాలిపోకుండా వుండే మోటార్లు

సోఫియా, ఫిబ్రవరి 11

వి.కొలరోవ్ యంత్రాగారములో గనుల ప్రత్యేకానికి అత్యంతానుకూలమైన ఒక కొత్తరకపు ఇండక్షను మోటారు తయారుచేయబడింది. ఈ రకపు మోటారు అంతతేలికగా కాలిపోదు. ఇంటర్నేషనల్ ఎలెక్ట్రోటెక్నిక్ కమిషనువారి సిఫారసులనను సరిచేసే దీనికుండవలసిన యాంత్రికశక్తి ప్రమాణాలను నిర్ణయించారు.

వాసిల్ కొలరోవ్ యంత్రాగారంలో పనిచేస్తున్న ప్రవీణులు కాలిపోకుండా వుండే ఈ "ఎలి" మోటారులను డిజైనుచేశారు. తేలికగా చల్లబడిపోతే ఉత్తమశ్రేణికి చెందిన పదార్థాలను వీటి నిర్మాణంలో ఉపయోగించారు. అందుచేతనే భారీ పనులకు కూడా గనుల పరిశ్రమలలో వీటిని నిర్భయంగా ఉపయోగించుటకు వీలుపడింది. సోవియటు ప్రమాణాలనందుకొనే విధంగా యీ మోటార్లు తేలికగా వుండేటట్లున్నా, ప్రమాదరహితమైన పద్ధతిలోను నిర్మించబడ్డాయి. ఎక్కువ శక్తి చేపట్టేయించవలసినపుడీ మోటార్లను చక్కగా వినియోగించవచ్చు. ఈ మోటారు పనిచేయించుటకు మొదలుపెట్టినప్పుడు అలాగే అంత్యదశలోనూ ఎక్కువ శక్తిని తేలికగా తట్టుకుంటుంది. ఈ మోటారు పనిచేయుటకు మొదలుపెట్టిన సమయములో కంటే అది మామూలుగా పనిచేసేటపుడు పదిరెట్ల శక్తిని మాత్రమే తీసుకుంటుంది. అలాగే ఎలాంటి పరిస్థితులలోనూ కూడా ప్రారంభించినప్పటికంటే రెట్టిపు మాత్రమే.

ఈ మోటార్లసంరక్షణ అలాగే అవి కాలిపోకుండా తట్టుకొనగల శక్తి-బి,యస్.యస్, మరియు అంతర్జాతీయ పరిమాణాలనుసరించి నిర్ణయించబడ్డాయి. ఈ మోటారులలో ఉష్ణరక్షక కవచాన్ని (ఇన్సులేషను) సరియైనది వాడతారు అలాగే మోటారు లోపలి అరమరిక సరిగా చేసి దీ లేదీ అనేకవిధాలుగా పరీక్షించి దానిమంచి తనాన్ని నిర్ణయిస్తారు. అన్ని పరీక్షలలోను "సరిగానే ఉన్నది" అనే రిమార్కుపొందినతర్వాతనే యీరకపు మోటారును విడుదల చేశారు. నిర్దేశించిన శక్తికి 108రెట్ల ప్రమాణములో యీ మోటారును పని చేయించినప్పటికీ లోపలనున్న తీగె అరమరిక ఏమాత్రము కాలిపోలేదు. అందుచేతనే యీ రకపు ఇండక్షను మోటార్లు గనుల పరిశ్రమలో విరివిగా ఉపయోగించడానికి అవకాశం కలిగింది,

బ్రిటన్‌కు అమెరికా ఫైటర్ల సప్లయి

రెండు దేశాల మధ్య ఒప్పందం

వాషింగ్టన్, ఫిబ్రవరి 11

బ్రిటన్-అమెరికాల మధ్య ఫాంటం ఎఫ్-4 ఫయిటర్లు, సి-130 ఇంజిన్లు విమానాల విషయమై ఒప్పందము కుదిరినట్లు అమెరికా రక్షణశాఖ ప్రకటించింది. వీటిని అమెరికా బ్రిటన్‌కు సప్లయి చేస్తుంది.

బ్రిటన్‌కు విదేశీమారక ద్రవ్యము ఖర్చులు తగ్గేట్లుగాను, రాయల్ వైమానిక దళానికి అధునిక విమానాలు లభించేట్లుగాను ఈ ఒప్పందము కుదిరింది.

గంటకు 1600 మైళ్ళ వేగముతో ప్రయాణము చేయగల ఫాంటమ్ ఎఫ్-4 ఫయిటర్లను రెండు మూడేండ్లలో సప్లయి చేస్తారు.

1966 ఆఖరు నాటికి ఇ-సి-180 విమానాలు బ్రిటన్‌కు లభిస్తాయి.

.....

చైనాలో విశ్రాంతి ఆరోగ్య కేంద్రాలలో పార్టీ సిద్ధాంతాల బోధ

న్యూఢిల్లీ, ఫిబ్ర 11

నవ్యచైనా విధానము విఫలమైనప్పుడు బలవంతం చేయడం తప్పనిసరి. పెకింగు పాలకుల విధానము యిదే. తమ ఆదేశాలకు విరుద్ధముగా, తమ ఆశయాలకు భంగకరముగా వ్యవహరించే వారిని తుదముట్టించడానికి పెకింగు ఎన్నడూ, ఎక్కడా వెనుదీయరు.

సంస్కరణల పేరుతో పార్టీ కార్యకర్తలు అందరినీ వెటాడుతూనే వుంటారు చివరకు సాంస్కారగదిలోనూ, పడక గదిలోనూ కూడా సంస్కరణవాదము నూరిపోయడము జరుగుతున్నది. దేశములో సోషలిస్టు వ్యవస్థా స్థాపనకు ఈ ఉద్యమం అన్ని చోట్లా పార్కులలోనూ, కళాశాలలలోనూ సాగుతూనేవుంది.

పెకింగులోని అధ్యాపక శిక్షణ కళాశాలలలోని విద్యార్థి గదులను అక్కడి విద్యార్థులు విశ్రాంతి తీసుకోడానికీ, ఆటలకు వుపయోగించుకున్నందుకు ప్రాయశ్చిత్తం జరిగి ది. ఆ గదులలో కూర్చొని విద్యార్థులు పాటలు పాడారనీ, ఆహారము పానీయాలను గురించి చర్చించారనీ, అది బూర్జువా విధానమని 'రైనాయూత్' అన్న పత్రిక వారిని విమర్శించింది.

యువకులలో వ్యక్తిత్వాన్ని కాపాడుకోవాలన్న ఆశయంగలవర్గము, పార్టీకి దాసోహం అనాలన్న వర్గం మొత్తం రెండు వర్గాలున్నాయి. వీటి మధ్య సంఘర్షణ తప్పడంలేదు.

నెలవు రోజులలో వినోద శాలకేపానికి పలువురువచ్చే చిన్‌మిన్ స్నాన గృహం ఒకటివున్నది. అక్కడ బూర్జువాల ధోరణిలో సంభాషణలు సాగకుండా చూడడానికీ, అక్కడికి వచ్చేవారు పార్టీ విధానానికి అనుగుణముగా వ్యవహరించేట్లు చూడడానికి ప్రభుత్వోద్యోగుల నిఘా వేస్తున్నారు.

అందమైన దేవి అల్లికపనితో తయారుచేయబడిన దుస్తుల్లో స్టాకింగులలో ఒకటి లెన్నిన్ తారు.

వ్యవసాయ రంగంలో అణుశక్తి వినియోగం

నెదర్లాండ్స్‌లో అద్భుత ఫలితాలు

అద్యతన శాస్త్రాలలో నే నీలిరంగు గులాబి గుచ్చాలను తమకు బహూకరించడం చూచి డచ్ వనితలు ఆశ్చర్య పడవలసిన అవసరం వుండదు. ఇదొక తమాషా అనే అభిప్రాయం ముందుగాకలగవచ్చు. అవి కాగితం పూలుగా భ్రమించవచ్చు. కాని అవి నిజానికి నిజమయిన గులాబీలు. బహుశా అదే కాలంలో కూరగాయల కాణములో పసుపు పచ్చని రామములగకాయలు, ముదురు ఆకుపచ్చని రంగు ఆపిల్సు కూడా అమ్మజూపవచ్చు. ఇవన్నీ ఒక కొత్త పరిణామానికి చిహ్నాలు, వ్యవసాయంలో పరమాణుశక్తి వినియోగ ఫలితాలు.

అణుశక్తిని గురించి వినగానే అది మానవ జీవితసమూహ విధ్వంసకారి అని భావిస్తాము. కాని దానితోపాటు ఇది మానవాభ్యుదయానికి, సంపన్నతకు కూడా ఉపయోగపడగలదని నొక్కి వక్కాణించ వలసివుంది. ఈ సంగతే అక్టోబరు 8న డచ్ పట్టణం అయిన వాజెనింజెన్‌లో కూడా పునరుద్ఘాటన జరిగింది. వ్యవసాయ రంగములో శాస్త్రీయ పరిశోధనలకు ఈ పటణం జగత్ప్రసిద్ధి చెందింది. అందువలననే అది డచ్ వారికి గర్వకారణంగా వుంది.

అక్టోబరు నెలలో ఆ రోజున ఈ పట్టణంలో వ్యవసాయములో పరమాణుశక్తి వినియోగపరిశోధన సంస్థకు ప్రారంభోత్సవం జరిగింది. డచ్ ప్రముఖులు, విదేశ ప్రతినిధులుహాజరయినారు ఐరోపా పరమాణుశక్తి సంస్థ అధ్యక్షుడు పెరీ చాటినెట్ ప్రారంభోత్సవం చేశాడు. వ్యవసాయంలో పరమాణుశక్తి వినియోగావకాశాల పరిశోధనకు అనువుగా ఇక్కడ ఉన్నన్ని వసతులు మరెక్కడా లేవు. ఈ పరిశోధన సంస్థ విభాగాన్ని 1957లో స్థాపించారు. 100 ఎకరాల విస్తీర్ణంలో 1960లో దీని కేంద్ర కార్యాలయం ప్రారంభమయింది. 1963 ఏప్రిల్ 9న ఇక్కడి రియాక్టర్ పనిచేయడం ప్రారంభించింది. విత్తనాలు, పుష్పాలు, చిన్న మొక్కలు, జంతువులు వగయిరాల మీద అణుశక్తి ప్రభావ పరిశీలనకు ఒక ఎక్స్‌రే పరికరము, ఆహార సమస్యల పరిశోధనకు ఒక ఎలక్ట్రాన్ జెనరేటర్, ఆహారం నిల్వ పద్ధతులు తెలుసుకోనడానికి రేడియో "గామా" కిరణ ప్రసారయంత్రాలు ఏర్పరచివున్నాయి.

(5వ పేజి చూడుము)

బల్గేరియాలో దంత వైద్య చికిత్సా సౌకర్యాలు

సోఫియా, ఫిబ్ర 11

ఈరోజున బల్గేరియాలో ప్రతి ఒక దంత వైద్యుడు పట్టణాలలో 2880 మందికి సేవ చేయగలుగుతున్నాడు, ఇక పల్లెటి ప్రాంతాలలో ప్రతి 8400 మందికి ఒక దంత వైద్య నిపుణుడు నియమింపబడినాడు. భవిష్యత్కాలములో యిపుడు నిర్వహించిన ప్రణాళికను అమలుపరచు కుంటూ పోయినప్పుడు 1980 నాటికి ప్రతి 2 వేల మంది గ్రామీణ ప్రజలకు ఒక దంత వైద్య నిపుణుడు సేవచేయగల్గుతాడు.

ప్రతి సంవత్సరం ఒకటి రెండుసార్లు శ్రామికులను, విద్యార్థులను అలాగే గర్భిణీస్త్రీలను పరీక్షించి వారికేమైనా పంటి జబ్బులున్నాయేమో తెలుసుకొని అందుకనువయిన చికిత్సచేయడం రివాజుగా జరిగిపోతుంది. పోలీక్లినిక్‌లలో ఈ మధ్య విద్యార్థులకు గాను ప్రత్యేక దంతశస్త్ర చికిత్సాలయాలు తెరువబడ్డాయి. పాఠశాలలో చేరబోయే ముందు ప్రతివిద్యార్థి ఈ చికిత్సాలయములో పరీక్షచేయించుకోవలసి ఉంటుంది. గత సంవత్సరం దాదాపు 90 లక్షలమందికి ఈదంతశస్త్రచికిత్సాలయాలలో పరీక్షచేయబడింది. అంటే 1958 నాటికంటే దరిదాపు 80 లక్షల మందికి అదనముగా ఈ సౌకర్యం కల్పించబడిందన్నమాట.

1944 సంవత్సరం నాటికి బల్గేరియాలో 50 ప్రభుత్వ దంత వైద్య శాలలుండేవి, వీటిలో 80 మాత్రమే దంతవైద్యులు పని చేస్తూ ఉండేవారు. అయితే వీరిలో యెక్కువమంది ఒక్క సోఫియా పట్టణంలోనున్నదంతవైద్య శాలలలో పని చేస్తూ ఉండేవారు. ఆ సంవత్సరానికి 800 మంది దంతవైద్యులు ప్రయివేటుగా తమ తమ వైద్య శాలలు నెలకొల్పుకొని పని చేస్తూ ఉండేవారు. ప్రజాతంత్ర రిపబ్లిక్ ఏర్పడిన తరువాత దాదాపు 8800 మంది దంతవైద్యులు దంత వైద్యశాలలలో నియమింపబడినారు. బల్గేరియాలో ఇతర వైద్య సౌకర్యాల వలెనే దంతవైద్యము ఉచితంగానే చేయబడుతుంది.

సోఫియా నగరంలోగల "హైయ్యర్ మెడికల్ ఇన్‌స్టిట్యూట్ మరియు స్కూల్ ఫర్ డెంటల్ మెకానిక్సు" లో దంతవైద్యులకు దంత వైద్య శాస్త్రంలో ఉన్నత శిక్షణ ఇవ్వబడుతుంది. ఇలాంటి ఉన్నత శిక్షణాకేంద్రమే ప్లావ్‌డివ్ పట్టణంలో కూడా నిర్వహించబడుతుంది.

జర్మన ప్రజాతంత్రరిపబ్లిక్ స్వీడన్ స్పైన్, గినియా, సూడాన్, సిరియా తదితర దేశాలకు చెందిన విద్యార్థుల నేక మంది బల్గేరియా దేశంలో దంత వైద్య శాస్త్రంలో ఇప్పుడు ఉన్నత శిక్షణ పొందుతున్నారు.

అందోళనవల్ల అనారోగ్యం

మానసిక వ్యాధులకు ప్రత్యేక ఆసుపత్రి

స్టుట్‌గార్టు (డాడ్), ఫిబ్ర 8

ఈనాటి రోగులలో అనేక మంది నరాల జబ్బులు కలవారు. మందుల మాత్రలు, ఇంజెక్షనులతో వారికి నయం చేయడము కష్టం. శరీర సంబంధమైన వ్యాధులు, నూటికి పది మొదలు ఏభై వరకు మానసికమైన చికాకులు, అలజడికి సంబంధించినవని డాక్టర్లు ఇప్పుడు విశ్వసిస్తున్నారు. ఈ వ్యాధులతో నీరసపడిపోవడం, అందోళన చెందుతూవు డడం, నిద్రపట్టక పోవడం. ఉబ్బసం, గుండె జబ్బులు వగైరాలు చేరి వున్నాయి. ఈ నరాల జబ్బు అనేది ప్రధానముగా నాగరికమయిన వారిలో ముఖముగా కానవస్తున్నది.

ఇలాంటి రోగులకు ఉద్దేశించిన తొలి ఆసుపత్రిని స్టుట్‌గార్డు నగరములో నిర్మించారు. దీనికి 1.125 మిలియనుల డాలర్లు ఖర్చు అవుతుంది. నిర్మాణం రెండు సంవత్సరాలలో పూర్తిఅవుతుంది. ఐరోపా మొత్తం మీద ఇలాంటిది మరిలేదు. దీనిలో పనిచేయడానికి అంతర్జాతీయ ప్రసిద్ధిగల పదకొండు మంది వయిద్యులు అంగీకరించారు. సయికో—థిరఫిక్ పద్ధతులన్నింటినీ ఒకేచోట అమలు జరపడానికి దీని వలన వీలుపడుతుంది.

ఈ ఆసుపత్రిలో వ్యక్తిగతమయిన చికిత్స మాత్రమే కాక, సమష్టి చికిత్సకు కూడా ప్రాధాన్య మిస్తారు. దీని వలన మానవ సంబంధాలు పునరుద్ధరింపబడగలవు. పోతే పనిచేయడము-ఊపిరి పీల్చడం హిప్నాసిస్, ఆటోజెనిక్ ట్రెయినింగు, కండరాల చికిత్స, రిథిం వగయిరా చికిత్సా పద్ధతులను కూడా ఇక్కడ అనుసరిస్తారు. ఇలా ఈ ఆసుపత్రిలో ఒకేసారి వందమంది రోగులకు అరుసుంచి ఎనిమిది వారాలు చికిత్స చేయడానికి అవకాశం వుంటుంది. రోగులను విడివిడిగా ఎవ్వరి గదులలో వారినివుంచే ఏర్పాట్లుకూడా జరిగాయి.

ఈ ఆసుపత్రిలో శాస్త్రీయ పరిశోధనా విభాగం కూడా వుంటుందనే వార్త డాక్టర్లకు ఎంతో ఉత్సాహాన్ని కలిగించింది. పశ్చిమ బెర్లిన్‌లో, ఉత్తర అమెరికాలోను నరాల వ్యాధులు విపరీతముగా పెరగడం వలన వయిద్య శాస్త్రాన్ని పెక్కు నూతన సమస్యలు ఎదుర్కొన్నవి. వానిలో కొన్ని అపరిష్కృతంగాఉన్నాయి. నరాల రోగులు, మానసిక రోగుల చికిత్సకు ఇంతవరకు సయికియాట్రిక్, ఆర్గానికల్, న్యూరోలాజికల్ చికిత్సా పద్ధతులు అనుసరిస్తున్నారు. అలా కాక ఈ రోగులకు విడిగా ఆసుపత్రి వున్నప్పుడు తగిన ప్రశాంతత, విశ్రాంతి లభిస్తుంది. రోగికి చికిత్సలోనే కాక, సమాజ జీవితానికి కూడా సహాయ పడుతుంది.

నరాల రోగులు, మానసిక రోగులు కూడా ఆత్మహత్యలకు దారితీయకపోతే, అవి ప్రమాదకరమయినవికావు; అయితే అందోళనలు, నీరసపడిపోవడాల వలన రోగాలు రావడం తథ్యం. స్టుట్‌గార్డు డాక్టర్లు ఈ రోగాలకు చికిత్స చేయడమే కాదు వాటికి కారణాలు కూడా తెలుసుకొని వాటి నివారణ పద్ధతులు పరిశోధిస్తారు. ఈ విధంగా ఈ రంగంలో స్టుట్‌గారు ఆసుపత్రి వయిద్య రంగాన్ని మరొక అడుగు ముందుకు తీసుకుపోతున్నదని వయిద్య నిపుణుల అభిప్రాయ గావుంది.

(యు.పి.ఎస్)

క్వెట్టా సమీపాన బొగ్గుగని ప్రమాదం

19 మంది కార్మికుల మృతి

కరాచీ, ఫిబ్ర 11

క్వెట్టా సమీపాన ఒక బొగ్గుగనిలో మొన్న జరిగిన ప్రమాదమందు 19మంది చనిపోయారు. ఈ ప్రమాదం ఇక్కడికి 600 కిలోమీటర్లదూరానజరిగింది.

రాత్రి పొద్దుపోయిన తరువాత ఎప్పుడో ఈప్రమాదం సంభవించిందనీ, వివరాలింకా తెలియరాలేదని పాకిస్తాన్ ప్రెస్ అసోసియేషన్ తెలిపింది.

మాసినిమా ప్రతినిధి

వృద్ధాప్యంలోనటులకుపోషణ

మాస్కో పరిసరాలలోని ఇజ్‌మైలోవిస్కీ అటవీ ఉద్యాన వనానికి చేరువలో వృద్ధ నటుల విశ్రాంతి మందిరం ఒకటుంది. అందులో 40 మందివృద్ధ నటులు నివసిస్తున్నారు. వారంతా ప్రభుత్వ పింఛనులు తీసుకుంటున్నవారే. తమకుటుంబాలతో వారక్కడవుంటున్నారు. ఒక్కొక్క కుటుంబానికి ఒక్కొక్క గది ఇవ్వబడింది. మరో 160 మంది నివసించడానికి సరిపోయే నూతన భవనం నిర్మింపబడుతున్నది. వచ్చే సంవత్సరానికి ఇది పూర్తి అయి ప్రవేశోత్సవం జరుగుతుందట. ఈ నూతన భవనం, ఈ అటవీ ఉద్యాన వనానికి ఎదురుగా నిర్మింపబడుతోంది.

ఈ వృద్ధనటుల విశ్రాంతి మందిరానికి, ప్రముఖ సోవియట్ నటీమణి అయిన అలెగ్జాండ్రా యబ్‌లోచ్కినా పేరుపెట్టబడింది. ఈ మందిర నిర్మాణానికి ఆమె యెంతో కృషి చేసింది.

అక్కడ ఉంటున్న వృద్ధ నటుడు వ్లాడిమిర్ గార్డెనిన్. దాదాపు పది సంవత్సరాలనుంచి అక్కడే వుంటున్నాడు. ఆయన వయస్సు 82 సంవత్సరాలు. అయినా చాలా ఉత్సాహంగాను చురుకుగానువున్నాడు. అక్కడ వున్న వారందరిలోకి చిన్నవాడు నెర్జి పోల్యకోవ్. ఆయన వయస్సు 65 "మాత్రమే". ఆయన తాలిన్ నాటక సమాజంలో పనిచేసేవాడు. ఆరోగ్యం సరిగా లేనందువల్ల పని విరమించుకున్నాడు. ఈ వృద్ధ నటులకు వచ్చే పింఛనులో 75 శాతం భోజనానికి దుస్తులకు, పాదరక్షలు మొదలయిన వాటికి ఖర్చు అవుతుంది. డాక్టర్లువచ్చి వారి ఆరోగ్యాన్ని పరీక్షించి, యేమి వైద్య సహాయం కావాలో అదంతా చేస్తూ వుంటారు. వారికోసం ఒక పెద్ద లైబ్రరీ, సినిమాప్రొజెక్టరు టెలివిజన్ సెట్టు వున్నాయి. వారిని ఆనందపర్చడానికి తరచు సంగీత నాటక ప్రదర్శనలు, ఉపన్యాసాలు ఇవ్వబడుతూ వుంటాయి.

ఒకప్పుడు గొప్ప సంగీత పాటకుడుగావుండి, ఇప్పుడు అక్కడవిశ్రాంతి తీసుకుంటున్న నెర్జి దుదరేవ్‌కు ఫొటోలు పోగు చేయడమంటే చాలా సరదా. ఆయన వద్ద దాదాపు 2 వేల ఫొటోలున్నాయి. అవన్నీ సంగీత, నృత్య నాటక రంగాలలోను, స్వర మేళనంలోను, వాయిద్య సంగీతములోను పనిచేసే కళాకారుల ఫొటోలే. తన్నెలోవిస్కీ, రిమ్‌స్కీ-కొరెసకోవ్, చాలియాపిన్‌లకు ప్రత్యేక ఆల్బమ్‌లు కూడా ఆయన పెట్టాడు దుదరేవ్ ఇప్పుడు తన స్వీయ చరిత్రను రాస్తున్నాడు.

ఒకప్పుడు మంచి నాట్యకత్తెగా పేరొందిన లిడియా నెలిడోవా - ఫిలిస్కయా అనే ఆమె చాలియాపిన్, రచ్మనినోవ్, గ్లెజానినోవ్‌ల సంస్మరణలను రచిస్తోంది. 1896 లో నాటక రంగంలో ప్రవేశించి 54 సంవత్సరాలు ఆ రంగంలో పనిచేసి విశ్రాంతి తీసుకుంటున్న దయానా కగనెట్స్, యుక్రెయిన్ నాటకరంగములో తనకు గురువులుగా వున్న వారితో తన అనుభవాలను గురించి రాస్తోంది.

ఈ వృద్ధ నటులు, తరచు, ఇక్కడకు వచ్చే విదేశస్థులకు ఆతిథ్యఇస్తూ వుంటారు. జపాను గాయక సంఘాధ్యక్షుడైన అకికోసెకి, యీ విశ్రాంతి మందిరాన్ని సందర్శించినప్పుడు అతిథుల పుస్తకంలో ఇలారాశాడు: "తమ జీవితంలో ఉత్తమమైన కాలాన్ని లలితకళలకు అంకితంచేసి ఇప్పుడిక్కడ తమ వృద్ధాప్యాన్ని ఆనందంగాను, సుఖంగాను గడుపుతూన్న యీనటకులను చూసినప్పుడు నన్ను పెనవేసిన భావాలను తెలియజేయడానికిమాటలు చాలవు. వారు చేసిన సేవకు తగిన ప్రతిఫలాన్ని ప్రజలువారికిస్తున్నారు".

ఆరు పాటల చిత్రీకరణ మాత్రం ఇక సాగాలి

అగ్రతారాగణంతో విశిష్టమైన సెట్టింగులతో నిర్మాణమౌతున్న జగపతివారి "అంతస్తులు" ప్రస్తుత షెడ్యూలు 12వ తేదితో ముగిసింది. చివరిమూడు రోజుల్లోను క్లయిమాక్స్ స్టంట్ ఘట్టాలను జమీందారుభవనం సెట్టుమీద చిత్రీకరించారు. అంతకు పూర్వం జమీందారు భవనంలోని చిన బాబు-పెదబాబుల గది సెట్టుమీద కొంత షూటింగ్ సాగింది. ఇప్పటికి దాదాపు 14 రీళ్ళ చిత్రం పూర్తయినట్లు నిర్మాత శ్రీ రాజేంద్రప్రసాద్ తెలిపారు. దీనితో దాదాపు సంభాషణల భాగమంతా పూర్తయినట్లే. మరో ఆరు పాటలు చిత్రీకరణమాత్రం మిగిలిపోయిందన్నమాట.

మొత్తం 8 పాటలుగల ఈ చిత్రములో తొలి షెడ్యూలులోనే రెండు పాటలు చిత్రీకరించబడ్డాయి. మరో కామెడీ పాట మద్రాసులో ఔట్‌డోర్స్‌లో చిత్రీకరించాల్సివుంది. మిగిలిన ఐదు పాటలూ వచ్చే షెడ్యూలులో పూర్తిచేస్తారు.

జగపతి యూనిట్ మళ్ళీ ఏప్రిల్ నెలలో శ్రీ సారథీ స్టుడియోస్‌లో షెడ్యూలు నిర్వహిస్తుంది. కళాకారులకు తీరికలేనందున, టెక్నీషియనలు కూడా బిజీగా ఉండగలందున మార్చి నెలలో తమ చిత్రం షెడ్యూలు ఉండకపోవచ్చునని నిర్మాత భావిస్తున్నారు వేగంగా ఏప్రిల్ షెడ్యూలుతో చిత్రాన్ని పూర్తిచేసి మే నెలలో విడుదలకు సిద్ధంచేసేందుకాయన తలపోస్తున్నారు. ఇప్పటి షెడ్యూలులో నాగేశ్వరరావు, భానుమతి, కృష్ణకుమారి, జి. వరలక్ష్మి, జగ్గయ్య, గుమ్మడి, రేలంగి, రాజబాబు, నాగరాజు మున్నగు తారాగణమంతా పాల్గొన్నది. దర్శకుడు శ్రీ వి. మధుసూదనరావు తన అస్వస్థతను కూడా లెక్కచేయకుండా చిత్రనిర్మాణాన్ని తన యూనిట్ సహాయంతో వేగంగా సాగించారు. కెమెరా శ్రీ సి. నాగేశ్వరరావు, రచన ఆత్రేయ. సంగీతం మహాదేవన్.

'రహస్యం' విశేషాలు

లలితాశివజ్యోతి ఫిలిమ్స్ నిర్మాత శ్రీ ఎ. శంకరరెడ్డి నాగేశ్వరరావు-వి. సరోజాదేవి జంటతో తీయదలిచిన రంగుల "రహస్యం"లో పావుగంటసేపు శాస్త్రకట్టుగా కూచిపూడి భాగవత మేళం చిత్రీకరించబడగలదని తెలుస్తున్నది. ఈ చిత్రానికి దర్శకత్వం వహించే శ్రీ వేదాంతరాఘవయ్య, నృత్య దర్శకుడుగా ఉండే శ్రీ వెంపటి సత్యం మరికొందరు కూచిపూడి నర్తకులు ఈ భాగవతమేళానికై గజ్జె కడతారట.

ప్రముఖ పండిత రచయిత శ్రీ మల్లాది రామకృష్ణశాస్త్రి ఈ జానపద గాథకై పాటలు వ్రాస్తారు. ఇప్పటికే ఆయన నాల్గు పాటలు వ్రాయడం అందులో రెండు రికార్డు కావడం పూర్తయింది, 'తిరుమలగిరివాస దివ్య మందహాస', 'లలితాశివ నిలయం' రికార్డుకాగా 'శ్రీలలితాశివజ్యోతి', 'ఆనందకృష్ణ' అనునవి త్వరలోరికార్డు అవుతాయి. సంగీత నిర్వహణ ఘంటసాల. దేవీస్తుతిల్లోకాలు కొన్నికూడా ఈ చిత్రం ప్రత్యేకాకర్షణ. తారాగణంలో ఇంకా ఎస్. వి. రంగారావు, గుమ్మడి, కాంతారావు, రేలంగి, రమణారెడ్డి, నాగయ్య, జి. వరలక్ష్మి, గిరిజ, సూర్యకాంతం నిర్ణయింపబడ్డారు. మరో ఆర్గురు బుక్ కావలసి ఉంది. ఏప్రిల్ వరకూ శ్రీ సారథీస్‌లో ఫ్లోర్లు ఖాళీలేనందున ఈ చిత్రాన్ని హైదరాబాదులో నిర్మించడానికి నిర్మాత నిర్ణయించినందున 'రహస్యం' ఏప్రిల్‌లో సెట్స్‌కు వెళ్తుందని భావించబడుతున్నది.

స్నిప్పెట్లు....

అమెరికా--భారతదేశాలు కలిసి ఉమ్మడిగా నిర్మించిన శ్రీ ఆర్. కె. నారాయణ్ నవల "ఎగైడ్" చిత్రం న్యూయార్కులో తొలిసారిప్రదర్శించి వచ్చిన ధనాన్ని పెరల్ ఎస్. బక్ ఫౌండేషన్‌కు ఇస్తారు. దేవానంద్, వహీదా రెహమాన్‌లు ప్రధానపాత్రలు పోషించి భారతదేశంలోనే తీసిన ఈ చిత్రానికి రచన మిస్ఎఫ్. హిందీలో దీన్ని దేవానంద్ నిర్మించారు.

× + ×

యునైటెడ్ ఆర్ట్సు అను ఒక దక్షిణాది నూత్నసంస్థ హిందీలో ఒక జానపదచిత్రం తీయబోతున్నారు. కమల్ జీత్, జెబ్ రెహమాన్, అన్వర్‌హుస్సేన్, మురాద్, మనోహన్‌కృష్ణ, ముక్రి, పద్మిలా భానుభూపాలి, రాజశ్రీ (తెలుగు) నటించనున్న ఈ చిత్రానికి శ్రీ టి. ఆర్. రఘునాథ్ దర్శకత్వం వహిస్తారు.

× + ×

తృతీయ అఖిలభారత చలనచిత్రోత్సవాల్లో ప్రథమ స్థానినందుకొని స్వర్ణమయూరాన్ని సాధించుకున్న సింహళ చిత్రం "గాంపెరాలియా" (మారినగ్రామం) లో హీరోగా నటించిన జెమినీఫోన్సెకాను సింధీ చిత్రాలలోకి బుక్ చేయడానికి ప్రముఖ దాక్యుమెంటరీ నిర్మాత శ్రీ సుఖదేవ్ సంకల్పించినట్లు తెలుస్తున్నది.

× + ×

ఉత్తర భారతదేశపు తొలి సంగీత దర్శకురాలు ఉషాఖన్నా ఇప్పుడు 21 చిత్రాలకు బాణీలు కూరుస్తున్నారు. ఆమెకు పేరు ప్రఖ్యాతులు పరిశ్రమలో నిలద్రొక్కుకొనే స్థిర స్థానం సాధించిపెట్టిన చిత్రం ఒక స్టంటు చిత్రం-"పత్నం".

+ × +

ఆక్ట్రాయి పన్ను ఆయుధ పట్టు

బడ్జెట్ విమర్శలకు జవాబిస్తూ హైదరాబాద్ మునిసిపల్ కమీషనర్ విపులీకరణ

హైదరాబాదు ఫిబ్రవరి 11

మునిసిపల్ కార్పొరేషన్‌లో బడ్జెట్ పై నిన్న జరిగిన చర్చకు సమాధానమిస్తూ కమీషనరు శ్రీ అజిత్‌సింగ్ కార్పొరేషను ముఖ్య ఆదాయ మార్గాలలో ఆక్ట్రాయ్ పన్ను ఒకటని, దానిని రద్దుచేయాలంటే ఆదాయాన్ని సమకూర్చే ఇతర ప్రతిపాదనలగురించి ఆలోచించి తీరవలెనని నొక్కి వక్కాణించారు.

బొంబాయి, అహ్మదాబాదు వంటి ఇతర నగరాలలో అటి పారిశ్రామిక నగరాలైనప్పటికీ ఆక్ట్రాయి పన్ను అమలులో ఉన్నదని, అహ్మదాబాదు ఈ పన్నువలన 2 కోట్ల రూపాయలు వసూలుగుచున్నదని, ఇక్కడ అయిదేళ్ల క్రితము రూ. 26లక్షలు వసూలుకాగా నేడు కూడా రూ.30లక్షలు మాత్రమే ఆదాయము చేకూరుతున్నదని, ఆక్ట్రాయ్ ద్వారా అధికాదాయము పొందడానికి అవకాశాలున్నాయని, ఇటీవన్న, ఆస్తిపన్నుల పెచ్చింపునకు ప్రజలు వ్యతిరేకిస్తున్న కారణముగా, కార్పొరేషన్ దుర్బల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఆక్ట్రాయ్‌పన్ను రద్దు చేయకూడదని కమీషనరు వాదించారు.

ఆక్ట్రాయ్ రద్దు చేయాలని నిశ్చయింపబడుతే, ప్రభుత్వము గ్రాంటులు అధికము చేయడమో, సెల్సుటాక్సు కొంత శాతము ఇవ్వడమో చేయాల్సి ఉంటుందని, అప్పటికీ ఆక్ట్రాయ్ వలన ఆదాయము రాను రాను అభివృద్ధి చెందగలదు కాబట్టి ప్రభుత్వ గ్రాంట్లు అదేవిధము పెచ్చింపబడుతూ ఉండాలని, ఇంకా ఇతరాదాయ మార్గాలు కూడా అన్వేషింపబడాలని శ్రీ అజిత్ సింగు పెచ్చరించారు.

ఇతర పన్నుల పెచ్చింపు విషయములో కార్పొరేషను ఆర్థికపరిస్థితుల దృష్ట్యా, గత 10 సంవత్సరాల కాలంపన్నులే వీ పెచ్చింపబడని కారణముగా, కార్పొరేషను ధైర్యముగా పన్నులు పెచ్చించాలని తమ సలహా అని ఆయన చెప్పారు.

కార్పొరేషను కార్య నిర్వహణ ఇంకా సమర్థవంతముగా జరగాలని, లంచగొండి తనము నిర్మూలింపబడాలని, కనీసము 10 సంవత్సరములు అర్హతలేని ఉద్యోగులంతా రిటైరయ్యేవరకు ఈకార్యము సాధి చటానికి అవసరమని, ఇనిపజ్ఞాన అర్హతలు కలిగిన అదనపు సిబ్బందిని మరింత వ్యయముతో నియమి పవలసి ఉంటుందని శ్రీ అజిత్‌సింగు వెల్లడించారు.

కార్పొరేషను పోలీసు వారి నుండి బందెలదొడ్లు, వాటి భవనములు తీసుకోవడానికి ప్రయత్నములు జరుగుచున్నవని, జంటనగరాలలో విచ్చలవిడిగా తిరిగే జంతువులు విపరీతముగా పెరిగి పోతున్నాయని, వీటిని పట్టుటకై సిబ్బంది నియమింపబడగలదని కమీషనరు చెప్పారు.

ప్రధాని శాస్త్రితో డా॥ నర్లేకర్ భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

ప్రముఖ భారతీయ శాస్త్రజ్ఞుడు డా॥ జె.వి. నర్లేకర్ మొన్న ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రితో కలిశారు. భారతదేశానికి వచ్చి స్థిరపడ వలసినదిగా శ్రీ శాస్త్రి డా॥ నర్లేకర్‌ను కోరినట్లు తెలుస్తున్నది. అయితే శాస్త్రిగారు హోయతో కలిసి శాస్త్రీయ పరిశోధనలు కొనసాగించ దలుస్తున్నాననీ ఏమైనా భారత దేశంలోని శాస్త్రీయ సంస్థలు, శాస్త్రజ్ఞులను దర్శించిన తర్వాత తానాలో విస్తానినీ ఇకముందు తరుచు భారతదేశం వస్తుంటానని డా॥ నర్లేకర్ తెలిపారట.

బల్గేరియాలో నూతన పరిశోధనలు

సోఫియా, ఫిబ్ర 11

ప్రొఫెసర్ పావెల్ బలేవిస్కీ, ఇవాన్‌నికొలోవ్ అనే ఇంజనీరు కలిసి రోహాలను తడితర పదార్థాలను పీడన శక్తితో తేలికగా మూసపోసి క్రొత్త పద్ధతిని ఒకదానిని కనిపెట్టారు. బల్గేరియాలోని రేషనలైజేషన్ మరియు తిఇన్‌స్టన్సు ఇన్‌స్టిట్యూట్ ఈ క్రొత్త పద్ధతిని ఆమోదించి అప్పుడే పేటెంటు చేయడానికిగాను అమెరికా, ఇంగ్లాండు, ఫ్రాంసు, ఇటలీ, పశ్చిమ జర్మనీ, తూర్పు జర్మనీ మొదలగు దేశాలకు పంపారు, ఇటాలియన్ పేటెంట్లు యీ పాటికి అందాయి.

ఈ క్రొత్త పద్ధతి ప్రకారం మూల పదార్థం కరిగి నేరొట్టిలోనికి అలాగే మూసలోనికి ఎంతో పీడనం కలగజేయబడుతుంది. అంటే పీడనశక్తి ప్రభావంగా మూసపోయుట మూలముగా యితర పద్ధతుల వలన పంచి మూసపోసినప్పటికంటే ఎన్నో సౌకర్యాలు కలుగుతున్నాయి. ఈ క్రొత్త పద్ధతిని మూసపోయుచున్నప్పుడు కరిగిన ఆ పదార్థంతో గాలి యెక్కడా కలవడానికి అవకాశంవుండదు.

మూసపోసిన పదార్థంలో ఎలాంటి వాయువు వుండటానికాస్కారము ఉండదు. ఆ విధంగా మూసనుండి పరిశుద్ధమైన పదార్థము సరియైన ఆకారములో బయటపడుతుంది. బల్‌గేరియన్ 'అకాడెమీ ఆఫ్ సైన్సెస్'లోగల 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమ్నాలజీ' యందు ఈ పద్ధతి పరీక్షించి చూచారు.

పీడనశక్తితో మూసపోయించగల అన్ని పదార్థాలకు యీ క్రొత్త పద్ధతినే మూసపోయవచ్చునని అయితే యీ డిజైనులో కొద్ది మార్పులు చేయుట మూలముగా వివిధ పదార్థాలను వివిధ రీతులలో మూసపోయించవచ్చునని యీ పరీక్షలవలన తేలింది.

ఇండొనేషియా-మలేసియా వివాదంలో పాకిస్తాన్ మధ్యవర్తిత్వం

కౌలాలంపూర్, ఫిబ్రవరి 11

మలేసియా- ఇండొనేషియా వివాదములో మధ్యవర్తిత్వము నెరపడానికి పాకిస్తాన్ తన సంసిద్ధతను ప్రకటించింది.

పాకిస్తాన్ హైకమీషనరు సయ్యద్ మహ్మద్ హసన్ ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్‌కు యీ విషయం తెలిపారు.

టుంకుతో జరిపిన సంభాషణల వివరాలను వెల్లడించడానికి సయ్యద్ హసన్ నిరాకరించారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా దాడుల నిలిపివేత

వాషింగ్‌టన్, ఫిబ్ర 11

దక్షిణ వియత్నాంలోని అమెరికా స్థావరాలపై వియట్‌కాంగ్ చేసిన దాడులకు ప్రతీకార చర్యగా ఉత్తర వియత్నాంపై అమెరికా సాగించిన దాడులు ముగిశాయనీ, యిక యీ దాడులను అమెరికా సాగించబోదనీ దూరప్రాచ్య వ్యవహారాల సహాయ మంత్రి విలియమ్ పి. బండీ విలేఖరులకు తెలిపారు.

వియత్నాం పరిస్థితిని అమెరికా యిప్పటికీ పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు.

ఇటీవల జరిగిన తృతీయ అంతర్జాతీయ చలనచిత్రోత్సవాహూతులు కొందరు. (ఎడమనుండి కుడికి) ఉత్సవాల డైరెక్టరు శ్రీ పి.సి. భగత్, 1964 ఉత్తమబ్రిటిష్ నటుడు రిచర్డు అటెన్‌బరో, బ్రిటిష్ ప్రతినిధివర్గ నాయకుడు వైస్ అడ్మిరల్ సర్ చార్లెస్ ఛవాన్స్, బ్రిటిష్ హైకమీషనర్ సర్ పాల్ గోరెబూత్.

పారిశ్రామిక వివాదం

హైదరాబాదు, ఫిబ్రవరి 11

గుంతకల్లులోని ఆంధ్ర సహకార నూలుమిల్లుల (లిమిటెడ్) పని వారలకు నిర్వాహకులకుమధ్య ఏర్పడిన పారిశ్రామిక వివాదాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిష్కారార్థం, గుంటూరులోని కార్మిక వివాదాల న్యాయస్థానానికి నివేదించింది.

కావలెను

అనుభవముగల సూపర్ వైజర్లు, ఓవర్ సీయర్లు అకౌంట్సు అసిస్టెంట్లు గుమాస్తాలు, గ్రిల్లు పనివారలు సెంటరింగు వడ్రంగులు, రామగుండమువద్దగాని, కరీంనగరువద్దగాని పనిచేయుటకు పూర్తి వివరములతో కావలసిన జీతముతోసహా దరఖాస్తులు పంపవలెను దుర్గాదాంత్రసాన్, బంజారాహిల్స్, హైదరాబాద్-34.

తంతి తపాలా శాఖ

హైదరాబాద్, గౌలిగూడ టెలిఫోన్ ఎక్స్ఛేంజి బిల్డింగ్ కాంపౌండులో 2 నెంబర్ల టైప్ III క్వార్టర్స్ నిర్మాణమునకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్ (పి అండ్ టి) సుల్తాన్‌బజార్, హైదరాబాద్ వారు 28-2-65 సా॥ 3-0 గం॥ తిరిగి సీల్డు టెండర్ రేట్ టెండర్లు కోరుచున్నారు. అంచనా ఖరీదు రు. 29,764/- ఇతర వివరములకు 6-2-1965 ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

DA-6(618 /64.

ప్రకటన

సికింద్రాబాద్‌లో పార్క్ లేన్ యందు గల మెసర్స్: లోమాన్ పామాక్ అండ్ సన్సు యొక్క మిసెస్ దిన్‌బాయ్ బోమాన్‌షాకు చెందిన సికింద్రాబాద్, పార్క్ లేన్ యందు గల నెం. 129 గృహనివాసియగు నాక్లయింటు డాక్టర్ ఎన్నెస్టు సేవ్వేరాకు సంబంధించిన నోటీసు.

సికింద్రాబాద్ రెంట్‌కంట్రోలర్ వారు ఎవిక్షన్ ఆర్డరుకొరకు పెట్టుకున్న దరఖాస్తును ఎక్స్‌పార్టీ డిక్రీయిచ్చి నా క్లయింటుకు 9-2-1965 తేదీ నఆర్డరు జారీచేస్తూ సదరు గృహమును తిరిగి నా క్లయింటుకు స్వాధీన పరచవలసినదిగా E P. నెం. 88 ఆఫ్ 1964, R. C నెం. 449 of 1964 లో ఆర్డరుయిచ్చియున్నారు.

గనుక సదరు గృహమును ఎవరైనను కిరాయకు గాని లేక మరి ఏవిధముగా నైన స్వాధీనపరుచుకొనుటకు ప్రయత్నించేయెడల అట్టి వారందరు చట్టరీత్యా అన్నివిధముల నష్ట పరిహారములకు వారే బాధ్యులు.

బి. విజయరాఘవాచారి
అడ్వొకేట్,
7941, రాణిగంజ్,
సికింద్రాబాద్.

హెచ్చరిక

కిర్లోస్కర్ యింజన్లు ఎక్కువ ప్రజాదరణ పొందుటవలన గిరాకీ హెచ్చుగుచున్నది. రైతులు వారి సొంత బాధ్యతల మీద ముందుగా ఆర్డర్లు ఈయవలసినదిగా కోరుచున్నాము.

మోసపు బుద్ధిగల వర్తకులు నకిలీ యింజన్లను మంచి యింజన్లుగా చలామణి చేయుచున్నారు. అట్టి మోసముల పాలు గాకుండా యుండుటకు రైతులు కిర్లోస్కర్ యింజన్లను రిజిస్టర్డు డీలర్ల వద్దనే కొనవలసినదిగా హెచ్చరించుచున్నాము.

తెలంగాణాకు- సోల్ డిస్ట్రిబ్యూటర్లు
గుంటి అండ్ కంపెనీ
ప్రైవేట్ లిమిటెడ్
సికింద్రాబాదు,



హైదరాబాద్-ఎ

శనివారం ఫిబ్రవరి 13

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం (భక్తిపాటలు), 7.30 ద్వారంవెంకట స్వామి నాయుడు: వయొలిన్, 7-45 అలీద్ హుస్సేన్ ముస్లీ: ఘజల్, 8-00 అం-వా, 8-15 విజయవాడ వలె, 8-30 విజయవాడ వలె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ, 12-15 హైదరాబాద్ బి వలె, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే), 1-30 స్వరవల్లరి, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 అలీద్ హుస్సేన్ ముస్లీ: ఘజల్, 2-10 ఉ-వా, 2-20 చహల్ పహల్, 2-55 ప్రశోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ), 3-00 కన్నడ శ్రోతలకు, 3-15 మరాటీ శ్రోతలకు, 3-30 బాలానందం, 4-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 హైదరాబాదు బి వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాద్ బి వలె, 7-30 చిత్రసీమ, 7-45 నాటిక (విజయవాడనుండిరిలే), 8-00 హైదరాబాద్ బి వలె, 8-20 పత్రికలు (ఉర్దూ), 8-30 ఢిల్లీనుండి రిలే. 8-45 ఈమానవుపాట: వి.వసంత సంగీతం: కజని. 8-50 విరామ సంగీతం, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా. 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము తాన్సేన్ ఉత్సవము (ఢిల్లీ నుండి రిలే), 11-00 అం-వా. 11-05 తాన్సేన్ ఉత్సవము (ఢిల్లీ నుండి రిలే), 12-00 పత్రికా సమాప్తి.

హైదరాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 7-45 పత్రికా సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె.9-00 పత్రికా సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాద్ మాత్రమే)

మ॥ 11-45 రాజ్యలక్ష్మి నరసింహన్, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-01 తాళవాద్యం, 2-10 పుప్పాడి సంగీత రూపకం రచన: సన్నిధానం సూర్యనారాయణ మూర్తి, సమర్పణ: యం.జె రావు, 2-30 బుర్డి లక్ష్మి నాయుడు, ఎస్.ఎల్.ఎన్. శాస్త్రి: వయొలిన్, ఎ. వి. రావు: మృదంగము 3-30 హైదరాబాద్ ఎ వలె, 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 8-00 రాజ్యలక్ష్మి నరసింహన్, 8-45 హైదరాబాద్ ఎ వలె, 9-15 జానపద గేయాలు, 9-30 హైదరాబాదు ఎ వలె, 12 00 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము, 6-40 అం-వా, 6-45 శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 వాద్యబృందం, 8-00 అం-వా, 8-15 పాంజలి, 8-30 కోరా సత్యవతి, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రిలే), 1-00 అంగ్లంలో, 1-30 వార్తలు-వ్యాఖ్యలు, 1-40 హిం-వా, 1-50 తె-వా. 2-00 బొమ్మరిల్లు, 3-00 పత్రికా సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము (హైదరాబాద్ నుండి రిలే), 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 పత్రికాస్వామిక సమాజాలు-సమస్యలు పత్రికాసంగము- కె. సర్వేశ్వర రావు, 7-40 పల్లెపాట, 7-45 స్మృతిదివ్యం నాటిక- రచన: డి. రామమూర్తి, 8-00 కల్పలత-శ్రోతలుకోరినపాట, 8-30 ఢిల్లీనుండిరిలే, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఆగ్లములో, 9-25 విరామ సంగీతము, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము తాన్సేన్ ఉత్సవం- (ఢిల్లీనుండి రిలే), 11-0. అం-వా, 11-05 తాన్సేన్ ఉత్సవము (ఢిల్లీ నుండి రిలే), 12 00 ప్రసార సమాప్తి.

(నాల్గవ పేజీ తరువాయి)

వ్యవసాయ రంగంలో అణుశక్తి వినియోగం

ఈ పర్వాల్లన్నీ ఘనముగా వున్నమాట నిజం. అయితే అశ్చర్యం కలిగించే నీలపు గులాబీలు, పచ్చని రామములుగ ఫలాలసంగతి ఏమిటన్న ప్రశ్న ఇరేడియేషన్ అంటే ఏమిటన్న అనుమానాలు పాఠకులకు కలుగవచ్చు. ముందుగా ఇరేడియేషన్ అనేదానిని గురించి తెలుసుకొనడం మంచిది. ప్రపంచ ప్రజలలో పెక్కుమంది ఆకలి జ్వాలలకు గురిఅవుతున్నారు. కొన్ని దేశాలలో తరచుగా ఆహారపదార్థాలు ఉత్పత్తి కాకపోవడం ఇదుకు ఒకబలమయిన కారణం. పండినవాటిని చక్కగా నిల్వచేయడం పనిచేసుకొనలేక పోవడము రెండవకారణము. ఆహారపదార్థాలను ఎక్కువ కాలము నిలువ చేయగలిగితే వాటిని భద్రపరచడము పంపిణీ చేయడము, కొంతవరకు సులభంఅవుతుంది. ఎండబెట్టడం, పొగపట్టించడం, డబ్బాలలో నిల్వ మంచులో ఘనీభవింపచేయడ వగైరా పద్ధతులు అనుసరిస్తున్నాము ఇప్పుడు అణుశక్తి ద్వారా ఇరేడియేషన్ పద్ధతి వచ్చింది. దీనిలో ఆహార పదార్థం సహజంగా ఉంటుంది. రుచిని, గీనిలోని బలవర్ధక లక్షణాలను కోల్పోదు.డబ్బాలలో నిల్వకు ఆహార పదార్థాన్ని వేడిచేయాలి.కాని ఇరేడియేషన్‌లో ఆ అవసరము లేకుండానే ఆహారంలోని విషక్రిములను నశింపజేయవచ్చు. అంటేకాదు. ముగ్గిపోవడాన్ని నిలపవచ్చు. బంగాళదుంపలు కారెట్లు వగైరాలు మొలకెత్తడాన్ని అరువుచేయవచ్చు. నిల్వధాన్యంలోని విషక్రిములను సంహరించవచ్చు. ఇందుకు అనుసరించేదానిని అయొనైజేషన్ అంటారు. రష్యా, కెనడాలలో ఈ పద్ధతి క్రింద ఎంతో అభివృద్ధిని సాధించారు. ఇక ఇరేడియేషన్ ద్వారా బంగాళదుంపలను చిరకాలం నిల్వచేయవచ్చు. పుట్టుగొడుగులు, స్ట్రాబెర్రీస్ వగైరాలను నిల్వచేయడమేకాక, రుచికరంగా చేయవచ్చు. చివరకు ప్యాక్‌చేసి మీగడను కూడా చిరకాలం మనేటట్టు చూడవచ్చు.

డన్ సంస్థ కొనసాగిస్తున్న పరిశోధనలలో కొత్తరకం మొక్కలను, ఎక్కువ పంటనుఇచ్చి, తెగుళ్ళను నిరోధించడంలో ఎక్కువ శక్తిని కలిగివుండి, కొత్త రకంతో పంటనిచ్చే వానిని కనుగొనడానికి చేస్తున్న కృషి గమనీయమైనది. దీనిని మ్యూటేషన్, హెటిరొజైగోసిస్, క్రాస్-ఫెర్టిలైజేషన్ పద్ధతులు అంటారు. మొక్కలలోని రకాలు పరిమితంగావున్నవానికే ఈ పరిశోధన పరిమితమైవుంది.

పోతే రేడియో ధార్మిక శక్తిని ప్రసరించే రేడియో ఐసోటోప్స్ అని కొన్ని ఉన్నాయి. మొక్కలు, పరిశోధనలో వీని ఉపయోగము హెచ్చు. మొక్కలు ఏ విధముగా తమ ఆహారాన్ని స్వీకరించి, విని యోగించుకొనేది తెలుసుకొనడానికి ఇవి ఉపయోగపడతాయి. కొన్ని రకాల ఎరువుల ఉపయోగము తెలుసుకొనడానికి ఇది వీలు కలిగిస్తుంది. ఇలాగే జంతువులకు వేసే మేతను గురించి కూడా పరిశోధించవచ్చు.

ఈ విధముగా వ్యవసాయములో అణుశక్తి వినియోగము అనేది, అంతు లేనిది క్రొత్త ఉత్పత్తి మార్గాలను చూపగలుగుతున్నది. ప్రపంచ ప్రజలకు ఈనాటికంటె 2000 సంవత్సరము నాటికి మూడు రెట్లు అధికముగా ఆహార పదార్థాలు కావాలి. ఇదుకు ప్రపంచములో ఉన్న ప్రకృతి శక్తుల సద్వినియోగ మార్గాలు తెలుసుకొనడములో ఈడన్ పరిశోధక సంస్థ తన బాధ్యతను ప్రశంసనీయముగా నిర్వహిస్తున్నది. రసకతకు అక్కడ కృషి చేస్తున్న శాస్త్రజ్ఞులు అభివందనీయులు.

అఖిలభారత శిక్షణ కళాశాలల టోర్నమెంటు

నగర జట్టు అద్భుత విజయాలు

హైదరాబాదు, ఫిబ్రవరి 11

అల్వాబాదులోని సెంట్రల్ పెడగాజికల్ ఇన్‌స్టిట్యూటు ఆధ్వర్యంలో జరిగిన నాలుగవ అఖిలభారత శిక్షణ కళాశాలల ఆటల పోటీలలో మొదటిసారిగా పాల్గొన్న హైదరాబాదులోని ప్రభుత్వ శిక్షణ కళాశాల జట్టు అద్భుత విజయాలు సాధించింది. పదకొండుమంది క్రీడాకారులతో కూడిన ఈ బృందానికి శిక్షణకళాశాల వ్యాయామ డైరెక్టరు శ్రీ మహమ్మద్ అమ్జద్ అలీఖాన్ మేనేజరు-శిక్షకుడుగా వ్యవహరించారు.

హైదరాబాదు జట్టు అన్ని పోటీలలోనూ పాల్గొని పురుషుల పోటీలన్నింటిలోనూ, ట్రోఫీలు గెలుచుకున్నది.

వాలీబాల్‌లో నగరజట్టు క్వార్టరు ఫైనల్స్‌లో అలహాబాదు జట్టును, సెమీ ఫైనల్స్‌లో వారణాసి జట్టును, ఫైనల్స్‌లో లక్నోజట్టును ఓడించింది. టేబిల్ టెన్నిస్‌లో ఇద్దరు రాష్ట్ర ఆటగాళ్ళే ఫైనల్స్‌కు చేరుకున్నారు. కాగా ఫైనల్స్‌లో రామశాస్త్రి రమణారావును ఓడించాడు.

నగర శిక్షణ కళాశాలకు చెందిన ఏ. జె. థామస్ ఉత్తమ అథ్లెట్‌గా ఎన్నిక అయ్యాడు ఆయనకిపాయింట్లు పొందాడు.

హైదరాబాదు శిక్షణ కళాశాల జట్టు దిగువ పోటీల్లో ఛాంపియన్‌షిప్ షీల్డులు, ట్రోఫీలు సాధించింది:

వాలీబాల్-ఛాంపియన్‌షిప్ షీల్డు అథ్లెటిక్స్-ఛాంపియన్‌షిప్ షీల్డు టేబిల్ టెన్నిస్-రోలింగ్ ట్రాఫీ.

వివిధ జట్లలో పాల్గొన్న ఆటగాళ్ళ పేర్లు ఈ క్రింద పేర్కొనబడినవి:

వాలీబాల్:- ఏ. జె. థామస్ (కెప్టెన్), డి. వి. రమణశాస్త్రి, ఎస్ కమలయ్య, పి. పద్మయ్య, కె. డి. కురియన్, మహమ్మద్ అబ్దుద్దీన్, కె. లాజరస్, వి. గంగాధరరావు, డి. వి. రమణారావు టేబిల్ టెన్నిస్:- రమణశాస్త్రి, రమణారావు, గంగాధరరావు అథ్లెటిక్స్: థామస్, రమణారావు, గంగాధరరావు, సి. జె. కృష్ణ, సి. హేచలం, కురియన్.

విజయనగరం టెన్నిస్ టోర్నమెంటు

ముఖర్జీకి రెండు బిరుదాలు

విజయనగరం, ఫిబ్రవరి 11

గత నాలుగురోజులుగా ఇక్కడ జరుగుతున్న నగర క్లబ్ టెన్నిస్ టోర్నమెంటు నేడు బహుమాన ప్రదానం జరగడంతో సమాప్తమైంది. బహుమాన ప్రదానోత్సవానికి రాష్ట్ర పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎస్. కె. కె. నంబియార్ అధ్యక్షత వహించగా శ్రీమతి లక్ష్మీ నంబియార్ విజేతలకు బహుమతులు అందజేశారు.

ఇండియా నెం. 2 జైదీప్ ముఖర్జీ పురుషుల సింగిల్స్ డబుల్స్ పోటీలో కూడా గెలుపొంది రెండు బిరుదాలు సాధించాడు.

సింగిల్స్ మ్యాచ్‌లో ఆయన ఇండియా నెం 8 ప్రేమ్‌జిత్‌లాల్‌ను ఓడించాడు. డబుల్స్ మ్యాచ్‌లో లాల్‌తో కలసి బ్రిటన్ నెం. 1 మైకేల్ సాంగ్‌స్టర్, ఇండియా నెం. 4 శివ ప్రకాష్ మిశ్రా (హైదరాబాదు)లను 6-4 6-4 స్కోరుతో ఓడించాడు.

జూనియర్ సింగిల్స్ ఫైనల్‌లో సి. జి. కె. భూపతితో శ్రీనివాసరావు ఓడిపోయాడు. స్కోరు: 6-1,6-2.

ఉత్తర విశాఖపట్నం పోలీసు సూపరింటెండెంటు, టోర్నమెంటు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎం. రాధాకృష్ణమూర్తి స్వాగతం చెప్పారు.

రాష్ట్ర సచివాలయ క్రికెటు జట్టుకు గులామ్ అహమద్ సారథ్యం

హైదరాబాదు, ఫిబ్రవరి 11

ఈ కిలాఖరులో న్యూఢిల్లీలో జరుగనున్న అంతరరాష్ట్రీయ సచివాలయ క్రికెట్ టోర్నమెంటులో ఆంధ్రప్రదేశ్, బొంబాయి, మద్రాసు, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ పాల్గొంటాయి. ఫైనల్ మ్యాచ్ 4 రోజులు, మిగతా మ్యాచ్‌లు 3 రోజులపాటు జరుగుతాయి.

ఆంధ్రప్రదేశ్ సచివాలయ క్రికెట్ జట్టుకు ఇండియా మాజీ కెప్టెన్, హైదరాబాదు క్రికెటు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ గులామ్ అహమద్ సారథ్యం వహిస్తారు.

రోవర్స్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటు

లోనాయి, ఫిబ్రవరి 11

శక్తిమంతమైన మోహన్‌బాగన్ జట్టు రోవర్స్‌కప్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో ఫైనల్ రౌండుకు చేరుకున్నది. ఈవేళ జరిగిన సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లో కలకత్తాకు చెందిన ఈ జట్టు మఫత్‌లాల్ మిల్లుల జట్టును ఒకేఒక గోల్‌తో ఓడించింది. బెంగాల్-నాగపూర్ రైల్వే జట్టుకు-తూర్పుబెంగాల్ జట్టుకు మధ్య జరిగే మరో సెమీ ఫైనల్స్‌లో గెలుపొందే పక్షంలో మోహన్‌బాగన్ ఫైనల్స్‌లో పోటీ పడుతుంది. బాగన్‌కు విజయాన్ని చేకూర్చిన గోల్‌ను చటర్జీ అద్భుతంగా సాధించాడు.

విజేతల జట్టులో కర్నాన్, దేవనాథ్ జర్నెసింగ్, రహ్మాన్, మజుందార్, ఎస్. చక్రవర్తి, దాస్, ఏ. చక్రవర్తి, చటర్జీ, సర్వర్ఖాన్, అరుమాయనాయగంలు పాల్గొన్నారు.

కాబుల్ విశ్వవిద్యాలయ జట్టు ఓటమి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

నిన్న ఇక్కడ లేడీ హార్డింజి మైదానంలో జరిగిన ఎగ్జిబిషన్ హాకీ మ్యాచ్‌లో భారతవిశ్వవిద్యాలయాల జట్టు, మన దేశంలో పర్యటిస్తున్న కాబుల్ విశ్వవిద్యాలయం జట్టును మూడు గోల్స్ అధిక్యంతో ఓడించింది. కాబుల్ ఒక్కగోల్ కూడా చేయలేకపోయింది. పూర్వార్థంలోనే రెండు గోల్స్ జరిగాయి. కాబుల్ జట్టు మన దేశంలో జరిపిన మూడు వారాల పర్యటన సందర్భంలో ఏడు మ్యాచ్‌లు ఆడింది. వీటిలో ఒకటి డ్రా అయింది. ఆరింటిలో ఓడిపోయింది.

ఫ్రెంచి ప్రధాని చండీఘర్ పయనం

న్యూఢిల్లీ, ఫిబ్ 11

పూర్వపు ఇండో చైనాలో శాంతి స్థాపనకు సంప్రదింపులు ఉభయపక్షాల సమ్మతితో ద్వారా ఏకాభిప్రాయ సాధనయే మార్గమని ఇండియా, ఫ్రాన్సులు భావిస్తున్నాయని ఫ్రెంచి ప్రధాని పాంపిడో ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

ఢిల్లీలో మూడురోజులుఉన్న తరువాత ప్రధాని నేడుచండీఘర్ వెళ్లారు. ఢిల్లీలో భారత నాయకులతో తాము జరిపిన సంప్రదింపులు చాలాఫలప్రదముగా ముగిశాయన్నారు.

హయాత్‌నగర్ పంచాయతీ సమితి

హైదరాబాదు, ఫిబ్ 11

హయాత్‌నగర్ పంచాయతీసమితి సాధారణ సమావేశం మొన్న సమితి అధ్యక్షుడు శ్రీ కె. ప్రభాకరరెడ్డి అధ్యక్షతన జరిగింది. స్థాయీసంఘాలు 1,2,3,4,5,6 చేసిన తీర్మానాలను ఆమోదించారు.

1965-66 బడ్జెట్‌ను చర్చించి ఆర్థిక పద్దుల సంఘానికి యీ బడ్జెటుకు తుదిరూపమిచ్చేందుకు అనుమతిస్తూ తీర్మానించారు.

అధికతర ఉత్పాదన గోష్ఠి కార్యక్రమం

హైదరాబాద్, ఫిబ్రవరి 11

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పర్సనల్ మేనేజ్‌మెంట్ ఆంధ్రప్రదేశ్ శాఖ ఆధ్వర్యంలో 1965 ఫిబ్రవరి 13, 14వ తేదీలలో హైదరాబాదులోని జూబిలీ హాలులో "అధికతర ఉత్పాదనకయి కార్యనిర్వహణ" అనే అంశంపై గోష్ఠి జరుగుతుంది.

పార్లమెంటుసభ్యుడు డాక్టర్ జి. ఎస్. మేల్కోటే, సింగరేణి కాలరీస్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీనర్సూండర్ వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ పర్సనల్ మేనేజరు శ్రీ పి.కె. ముఖర్జీ, భారత పరిపాలనా సిబ్బంది కళాశాల డైరెక్టింగ్ స్టాఫ్ సభ్యుడు శ్రీ పి ఆర్. గోకరు, ఐ.ఎన్.టి.యు.సి.ఉపాధ్యక్షుడు శ్రీ వి. జగన్నాథరావు ఈ గోష్ఠిలో పాల్గొంటారు.

అనకట్ట నిర్మాణానికి ఖర్చు మంజూరు

హైదరాబాద్, ఫిబ్రవరి 11

నల్లగొండజిల్లా దుబ్బాక గ్రామ సమీపములో కొంగల్ వాగులో ఎడమ పక్కనుంచి వచ్చి కలిసే ఉపనదికి అడ్డంగా అనకట్ట నిర్మించడానికీ, నిడిచివమల్ల గ్రామములో గంగాదేవి చెరువును పి. డబ్ల్యు. డి. ప్రమాణాలనుసరించి పునరుద్ధరించడానికీ ప్రత్యేక ప్రత్యక్ష ఖర్చుతోసహా రు.8,99,800 లను ప్రభుత్వము మంజూరు చేసింది.

6వ సంయుక్త వారం

విజయలక్ష్మి పిక్చర్స్

విజయసింహ

నిర్మాత
సుందర్‌లాల్ నహాతా- డూండీ.

తా: కాంతారావు, రాజశ్రీ రాజనాల పతంవారాయణ, బాలకృష్ణ, ఎల్. విజయలక్ష్మి.

రీగల్ హైదరాబాద్ ఆటలు: 3-30, 6-30, 9-30.
మనోహర్ సికింద్రాబాద్. ఆటలు: 2-45, 6-15, 9-30

తదుపరి మార్పు: రాహత్-ముషీరాబాద్
మరియు మార్కండేయ-వరంగల్. ప్రభాత్-నిజామాబాద్

20 వ సంయుక్త వారం

షమ్మీకపూర్, సాధన నటించిన చిత్రం.

శరవణ ఫిలిమ్స్ (మద్రాసు) సమర్పించు:

"రాజ్‌కుమార్"

(ఈస్టుమన్ కలర్)

సహనటులు: పృథ్వీరాజ్, ప్రాణ్, ఓంప్రకాష్, రాజేంద్రనాథ్, బాబులు.

ప్రభాత్ - హైదరాబాద్ అజంతా-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 8-00, 6-15, 9-30.

పాదియా బోరంగాబాద్ మెజిస్టిక్ జాల్నా రమేష్ నిజామాబాద్

17వ వారం

వి. శాంతారామ్:

గీత్ గాయా పత్థరోనే

(ఈస్టుమన్ కలర్)

తా॥ రాజశ్రీ శాంతారాం, జితేంద్ర, భారతి, సురేంద్ర. కె. దాటి.

దర్శకత్వం: వి. శాంతారాం

నౌరంగ్-హైదరాబాద్

ఆటలు: 2-45, 6-00, 9-30.

—విజయ రిలీజ్.

4వ సంయుక్తవారం

లైట్ అండ్ షేడ్స్ సమర్పించు:

జహాఁ ఆరా

(ఈస్టుమన్ కలర్)

తా॥ పృథ్వీరాజ్, మాలాసిన్హా, భారత్ భూషన్, శశికళ, ఓమ్‌ప్రకాష్, మీనా ముమ్‌తాజ్.

రాయల్ హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్

ఆటలు: 8-15, 6-15, 9-30

—శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

18 వ వారం

సుబోధ్ ముఖర్జీ ప్రొడక్షన్స్:

ఏప్రిల్ ఫూల్

ఈస్టుమన్ కలర్)

తా: సైరాబాను, విశ్వజిత్, జయంత్, సజ్జన్, ఐ.ఎస్. జోహార్.

నిర్మాత, దర్శకుడు:
సుబోధ్ ముఖర్జీ.

సంగీతం: శంకర్ జైకిషన్.

అశోక్-హైదరాబాద్

ప్రతిరోజు 2-45, 6-00, 9-30

—ధనలక్ష్మి పిక్చర్స్ విడుదల.

29వ సంయుక్త వారం!

రాజశ్రీ ప్రొడక్షన్స్: * దోస్తి *

దర్శకత్వం: సత్యేన్ బోస్.
సంగీతం: లక్ష్మీకాంత్ - ప్యారేలాల్.

తా॥ సుధీర్ కుమార్, సుశీల్ కుమార్, నానాపాల్సికర్, లీలాచిట్నీస్, అభిభట్టాచార్య, బేబి ఫరీద.

ప్యాలెస్ హైదరాబాద్ శ్రీసాయి బొల్లారం

ఆటలు: 8-15, 6-30, 9-30.

వి.ఎన్.ఫిలిమ్స్ వారి

రామదాసు

దర్శకత్వం: కె.విశ్వనాథ్ నిర్మాత: వి.నాగయ్య

బసంత్ రాజేశ్వర్

ప్రతిరోజు 3 ఆటలు: 1-00, 5-00, 9-00.

12వ దిగ్విజయ సంయుక్త వారం!

మాధవి వాడిక్షన్సు

పాండవ వనవాసము

దర్శకత్వం: K.కామేశ్వరరావు. నిర్మాత: A.S.R.ఆంజనేయులు

సాగర్-హైదరాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్.

ప్రతిరోజు 3 ఆటలు:

6వ సంయుక్త వారం!

ఆదర్శవారిత్వపు సంఘర్షణాత్మక చరిత్రమ ఉత్తమ కుటుంబగాథగా వివరించిన చిత్రం

శ్రీ వాణీ ఫిలిమ్స్ వారి:

నాది ఆడజన్మే

నిర్మాత: ఎస్. వి. రంగారావు.
దర్శకత్వం: ఎ. సి. తిలోక్ చందర్ M A.
సంగీతం: ఆర్. సుదర్శనమ్.

తా: ఎస్. టి. రామారావు, సావిత్రి, జమున, ఎస్. వి. రంగారావు.

కమల్-హైదరాబాద్ అంజలి-సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30 ఆటలు: 2-15, 6-00, 9-30

మరియు రామా-వరంగల్. నాగేశ్వర్-కొత్తగూడెం.

—మూవీస్ (ప్రైవేట్) లిమిటెడ్ రిలీజ్.

వేలంప్రకటన

హైదరాబాద్ సైఫాబాద్‌లోని ఎలక్ట్రికల్ ఇంజనీర్ (జనరల్) పి. డబ్ల్యు. డి. 10-2-8 లో విప్పతీయబడి నిరుపయోగమైన విద్యుత్ పరికరములు వైర్స్, 3 ఫేస్ అండ్ సింగిల్ ఫేస్ సీలింగ్ అండ్ టేబుల్ పంకాలు మోటార్లు మొదలగువాటిని 15-2-1965 ఉ॥ 11-30కు వేలంవేయబడును.

నిబంధనలు, ఇతర వివరములు సైఫాబాద్ ఆఫీసు నోటీసుబోర్డుపై చూడవచ్చును.

(సం) ఎలక్ట్రికల్ ఇంజనీర్ (జనరల్)
పి డబ్ల్యు డి హైదరాబాద్ దక్కన్

ప్రకటన

ఎలా ఉన్నది అలా ఉన్న పద్ధతిన

వాడుకలోవున్న 1948 మాడల్ విల్లీస్ జీప్ అమ్మకమునకు కలదు. కొనదలచిన వారి ఉద్దేశములు 1-3-1965 లోగా తెలపవచ్చును. వాహనము తనిఖీకొరకు మైన్సు మేనేజరు, ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్, వెలుదుర్తి, జిల్లా కర్నూలువారితో సంప్రదించండి.

ఆంధ్రప్రదేశ్ మైనింగ్ కార్పొరేషన్ లిమిటెడ్
నిజాం సుగర్ ఫ్యాక్టరీ భవనము
పతేమైదాన్‌రోడ్, హైదరాబాద్-4

డా. అజిత్ రాంవర్మ

నేషనల్ ఫిజిక్సు లేబొరేటరీ డైరెక్టరుగా ఎన్నిక

వారణాసి, ఫిబ్ర 11

వారణాసి హిందూ విశ్వ విద్యాలయం ఫిజిక్సుశాఖ అధిపతి డా॥ అజిత్ రామ్ వర్మను న్యూఢిల్లీ నేషనల్ ఫిజిక్స్ లేబొరేటరీ డైరెక్టరుగా ఎన్నుకున్నట్లు తెలుస్తున్నది.

మూడునెలల క్రితం ఈపదవికి రాజీనామా చేసిన డా॥ పి.కె. కిచ్‌లూ స్థానములో వర్మ వ్యవహరిస్తారు.

ప్రకటన

ఇందు మూలమున సమస్త జనులకు తెల్పునదేమనగా భువనగిరి తాలూకా రాయ్‌గిరి శివారులోని ముత్తురెడ్డి గూడలోగల సర్వే నెంబర్లు 245, 254 మొత్తం 84 ఎకరముల 4గుంటల భూమి కీర్తిశేషులైన మాతండ్రిగారు టీన్‌గర్ అహమ్మద్ సాబ్ గారి ద్వారా వారి కుమారులమయిన ఐదుగురికి 1. అబ్దుల్ రహీం, 2. షేక్ మహబూబ్ 3. మహమ్మద్ షర్ఫుద్దీన్ 4. అబ్దుల్ సత్తార్ 5. నజీర్ అహమ్మద్ ఉర్ఫ్ జమేదార్ డ్రైవర్‌లకు సంక్రమించియున్న సమస్తి ఆస్తి. అట్టి ఆస్తిని షేక్ మహబూబ్ అమ్మజూపుచున్నట్లు తెలియుచున్నది. కావున ఆస్తిని ఎవరూ కొనకూడదనియు, కొనేయెడల నేను జరుపు చర్యలకు అట్టివాటికయ్యే ఖర్చులకు కొన్నవారే బాధ్యులగుదురు.

ఇట్లు,
నజీర్ అహమ్మద్
ఉర్ఫ్ జమేదార్ డ్రైవర్
సాకిన్ భువనగిరి

ఇన్‌ఫెన్‌టోస్ బహుమతులు

నిర్వహణాధిక్యతా కారణాలవల్ల ఇన్‌ఫెన్‌టోస్ బహుమతులు గెలుచుకొన్న నెంబర్లు నేటి పత్రికలో ప్రచురించలేకపోయినాం. రేపటి పత్రికలో ప్రచురించనున్న వాటిని చూచుకొని అలస్యమునకు మన్నించగోరుచున్నాం.

పబ్లిసిటీ ఆఫీసర్
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్
హైదరాబాద్

(మొదటి పేజీ తరువాయి)

గలనని ఇక పై వారి ఇష్టమనీ ఆయన వ్యాఖ్యానించారు. రేపు తాను శ్రీ సుబ్రహ్మణ్యాన్ని కలుస్తానని ఆయన సూచించారు. శ్రీ సుబ్రహ్మణ్యాన్ని శ్రీ నందా నేడు కలిశారు, ఆ తర్వాత ఆయన ప్రధానితో కూడా మాట్లాడారు.

మూడు గంటలపాటు నేడు జరిగిన కేంద్ర మంత్రి మండలి సమావేశంలో పాల్గొన్న శ్రీ సుబ్రహ్మణ్యం ప్రధాని బ్రేక్‌ఫాస్టుకు కొద్ది నిమిషాలముందే రాజీనామా పంపారట, ఆ తర్వాత శ్రీ ఆలగేశన్ పంపారట. రేడియో స్టేషన్ నుండి రాగానే ఫోన్‌లో ప్రధాని శ్రీ సుబ్రహ్మణ్యంతో మాట్లాడారు. శ్రీ కె.డి. మాలవీయ కూడా ఆయనను కలిశారు. పరిస్థితిని మెరుగు పరచాలనే భావంతో రాజీనామా ఇచ్చినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం స్నేహితులతో చెప్పారని తెలుస్తున్నది. ఆయన తన మద్రాసు ప్రయాణము మానుకున్నారు కూడా. టి.టి.కె. మద్రాసు వెళ్ళి పోయినందున కాబినెట్ సమావేశంలో పాల్గొలేదు.

శ్రీ నందా మాట్లాడిన తరువాత తన బ్రేక్‌ఫాస్టు అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యం రాజీనామా ఇచ్చారని ప్రధాని పేర్కొని రాజీనామా ఉపసంహరించుకోవలసినదని ఆయనే వెళ్లడి చేశారనికూడా అన్నారు. కారణాలేమి చెప్పారని అడుగగా ఆయనే అడగండి అని ప్రధాని విలేఖరులకు జవాబిచ్చారు. రాజీనామా విచారకరమన్నారు.

—....

మద్రాసు రాష్ట్రంలో పోలీసు కాల్పుల వలన చనిపోయిన వారి వివరాలు

మద్రాసు, ఫిబ్ర 11

నిన్న హిందీవ్యతిరేక ప్రదర్శకులపై పోలీసులు జరిపిన కాల్పులలో 28 మంది మరణించారు.

జిల్లాల వారీగా ఈ ఆందోళనలో మరణించిన వారి సంఖ్యా వివరాలిచ్చారు: కోయంబుత్తూరుజిల్లా 7, సేలం జిల్లా 14. తిరుచి జిల్లా 2.

—.—

ఆంధ్రప్రదేశ్ విధాన సభ

హైదరాబాదు, ఫిబ్ర 11

1964 డిసెంబరు 11వ తేదీన నిరవధికంగా వాయిదాపడిన ఆంధ్రప్రదేశ్ విధాన సభ తిరిగి ఫిబ్రవరి 24వ తేదీ ఉదయము 11 గంటలకు హైదరాబాదు పబ్లిక్ గార్డెన్స్ లోని అసెంబ్లీ హాలులో సమావేశమౌతుంది.

ఉస్మానియా యూనివర్సిటీ రష్యన్ లాంగ్వేజెస్ సంస్థ ఆధ్వర్యాన ఇండియా-రష్యా సహకార దశమ వార్షికోత్సవం 10వ తేదీన నిజాం కళాశాలలో జరిగినప్పుడు ఏర్పాటైన ప్రదర్శనాన్ని సమాచార మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి, రష్యన్ వైస్ కాన్సుల్ (మద్రాసు) యితర కార్యకర్తలు తిలకించిన దృశ్యం.

మదనపల్లెలో పోలీసు బృందంపై జనముట్టడి

కుప్పంలోను నెల్లూరులోను హిందీ వ్యతిరేకాందోళన

హైదరాబాదు, ఫిబ్రవరి 11

చిత్తూరు జిల్లాలోని మదనపల్లెలో హిందీ వ్యతిరేకోద్యమ ప్రదర్శకులు ఒక పోలీసుపార్టీని ముట్టడించి కొంతమంది ఆఫీసర్లను గాయపరచినట్లు ఇక్కడందిన అధికార వార్తల వలన తెలియుచున్నది.

మదనపల్లెలోని విద్యార్థులు నేడు సమ్మెజరిపి, హిందీకి వ్యతిరేకముగా ప్రదర్శనలు చేశారని, ఈ ప్రదర్శనలలో ఒక బస్సును ధ్వంసము చేశారని ఈ వార్త అట్టి తెలియుచున్నది.

తిరుపతిలో గత మంగళవారము దౌర్జన్యయుతముగా మారిన హిందీ వ్యతిరేకోద్యమము నేడు ప్రశాంతముగా గడచిపోయినట్లు, పశువైద్య, వైద్యకళాశాలల విద్యార్థులు కూడా సమ్మెలో చేరినట్లు తెలియుచున్నది.

నిన్న కుప్పంలో సుమారు 5 వందల మంది విద్యార్థులు ఊరేగింపు లేవదీశారని. వారు తంతి తపాలాఫీసులో హిందీలోనున్న నోటీసులను, బోర్డులను ఊడదీసి పారవేశారని, తరువాత రైల్వేస్టేషన్‌కులోయి అక్కడ ఒక ప్యాసింజరు రైలును కొంతకాలము నిలిపివేశారని పోలీసుస్టేషను, తాలూకాఫీసు మాజిస్ట్రేటు కోర్టు ఆవరణలో హిందీలోనున్న నోటీసులను, బోర్డులను పీకివేయడానికి ప్రయత్నించారని ఇక్కడ సమాచార మందినది.

నేడు నెల్లూరులో రెండు వేలమందికి పైగా కాలేజీ, పాఠశాలల విద్యార్థులు హిందీ వ్యతిరేకోద్యమ సందర్భముగా హర్తాల్ చేశారు. స్థానిక పి. ఆర్. కాలేజీ. ఇతర పాఠశాలలు మూసివేయబడ్డాయి. విద్యార్థులు పట్టణ ముఖ్య వీధులలో ఊరేగింపు చేశారు. చాలమంది "హిందీ నశించాలి" అంటూ నినాదాలు వారి చొక్కాలపైన వ్రాసుకొని ఊరేగింపులో పాల్గొన్నారు.

—.—

సుపోషకాహార పథకం నిర్వహణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11

నాటింగ్‌హాంలోని తుద్యాధానివారణోద్యమ సంఘం అధ్యక్షులు భారతదేశంలో సుపోషకాహార పథకం నిర్వహణకుగాను లండన్‌లోని భారత హైకమీషనరు, శ్రీ మెహతాకు ఇటీవల 4వేల పౌండ్ల చెక్కును బహూకరించారు. భారత ప్రభుత్వం తరపున శ్రీ మెహతా సంఘానికి కృతజ్ఞత వ్యక్తపరిచారు.

ఇండియాకు రష్యా ట్రాన్స్‌మిటరు

ఇందిరాగాంధీ: సోవియట్ నాయకుని సూచన

మాస్కో, ఫిబ్రవరి 11

ఇండియాకు వెయ్యి కిలోవాట్ల మీడియంవేవ్ రేడియో ట్రాన్స్‌మిటర్‌ను సప్లయి చేయగలనని రష్యా మరోసారి భారతప్రభుత్వానికి తెలియచేసినట్లు తెలుస్తున్నది. శ్రీమతిఇందిరాగాంధి రష్యా ఆర్థిక సంబంధాల సంఘం అధ్యక్షుడిని కలిసినప్పుడు ఆయన యీ సూచన చేశారట.

ఈ ట్రాన్స్మిటరు ఖర్చును చెల్లింపు పద్ధతిని ఉభయులకు సంతృప్తికరంగా సరిక్కరించు కోవచ్చని ఆయన సూచించినట్లు తెలుస్తున్నది.

.....

జియాగూడ, అంబర్‌పేట కబేళాల పునర్నిర్మాణం

శ్రీ అజితుసింగు వెల్లడి

హైదరాబాద్, ఫిబ్ర 11

జియాగూడ, అంబర్‌పేటలలోని రెండు కబేళాలను ఆధునిక పద్ధతుల్లో నడిపించడానికి మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ఒకపథకాన్ని రూపొందించినట్లు కమిషనర్ శ్రీ అజిత్‌సింగ్ తెలియచేశారు.

నగరంలో మొత్తం ఆరుకబేళాలు ఉన్నాయనీ, జియాగూడ, అంబర్‌పేటలలోని కబేళాలను ఆధునికము చేయవలసి ఉన్నదని ఆయన అన్నారు. ఇది జరగకపోతే ప్రజలకు ఆరోగ్యప్రదమయిన మాంసం లభించలేదని ఆయన అన్నారు.

కబేళాలకు వచ్చే జంతువులను పరిశీలించడానికి ప్రస్తుతం ఒకే వైద్యశాఖ అధికారి ఉన్నారనీ మరో ఐదుగురిని నియమించగలమని శ్రీ అజిత్ సింగ్ తెలిపారు. వీరు తమ విధులను సమర్థతతో నిర్వహించే దుకు తగు సహాయం చేయగలమని ఆయన తెలిపారు.

.....

న్యూయార్క్‌లో భారతీయశిల్పప్రదర్శన

న్యూయార్క్, ఫిబ్ర 11

పురాతన భారతీయ శిల్పశాస్త్రానికి చెందిన ప్రదర్శన నేడు న్యూయార్క్ ఆర్టుమ్యూజియంలో ప్రారంభమైంది. 1963 లో జపానునుంచి ఈ ప్రదర్శనను అమెరికాకు తీసికొని వచ్చారు గత మే నెలలో శాన్‌ఫ్రాన్సిస్కోలో ఇది ప్రారంభమయింది. ఐదువారాల తరువాత ఇది హోనోలులుకు వెళ్ళవలసి ఉన్నది,

అక్కడినుంచి ఇదులో కొంత భాగాన్ని లండన్ పంపుతారు. అక్టోబరులో జరిగే శామస్వెల్తు ఎగ్జిబిషన్‌కు దీనిని పంపిస్తారు.

22 భారతీయ మ్యూజియంలు ఈ శిల్పాలను అరువుయిచ్చాయి. సింధులోయ సంస్కృతికి చెందిన శిల్పాలు కూడా ఇందులో ఉన్నాయి.

—....

ఇజ్రేల్‌కు పశ్చిమ జర్మనీ ఆయుధ సహాయం నిలిపివేత

బాన్, ఫిబ్రవరి 11

ఇజ్రేల్‌కు పశ్చిమ జర్మనీ ఆయుధ సహాయం నిలిపివేసినట్లు బుండెస్టాగ్ (దిగువ సభ) అధ్యక్షుడు డాక్టర్ యినాబెన్ గెర్స్టెన్ మేయర్ అన్నారు.

విదేశాంగమంత్రి డాక్టర్ గెర్హార్డు స్రోడర్ తనకా నిర్ణయాన్ని తెలియచేసినట్లు ఆయన అన్నారు

అరబ్ రిపబ్లిక్ బాన్‌తో రాయబార సంబంధాలు తెగతెంపులు చేసుకోగలదని బెదిరించడంవల్ల పశ్చిమజర్మనీ ఈ నిర్ణయం చేసింది.

సమితి ఆర్థిక, సాంఘిక మండలి

న్యూయార్క్, ఫిబ్ర 11

సమితి ఆర్థిక సాంఘిక మండలి సభ్యులుగా పాకిస్తాన్, పెరు, కెనడా, రుమేనియా, అమెరికాలను జనరల్ అసెంబ్లీ నిన్న ఎన్నుకొన్నది. ఈ దేశాలకు జనవరి 1 నుంచి మూడేళ్ళవరకు సభ్యత్వముంటుంది.

గాబన్, గినా మధ్య పోటీ పరిష్కారం కానందున అరవ స్థానము ఖాళీగా నేవున్నది.

నాల్గవ ప్రణాళికలో మునిసిపాలిటీలకు విశేష ప్రాధాన్యం

మేయర్ శ్రీ శ్యామరావు సూచన

హైదరాబాదు, ఫిబ్ర 11

మునిసిపల్ సరిహద్దుల్లో తిరుగుతున్న బస్సు సర్వీసులపైనా, ఇతర వాహనాలపైనా వసూలయ్యే వాహనాల పన్నును ప్రభుత్వం కార్పొరేషనుకు యివ్వాలనీ, వినోద పన్నును కూడా మునిసిపల్ కార్పొరేషన్‌కు అప్పగించాలనీ మేయర్ శ్రీ యం. ఆర్. శ్యామరావు నేడు ఎ.ఎన్.ఎస్. విలేఖరికిచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు.

అన్ని మునిసిపల్ కార్పొరేషన్లకు కలిపి ఒకే రకపు చట్టాన్ని రూపొందించాలని కూడా ఆయన సూచించారు.

నాల్గవ ప్రణాళికలో మునిసిపాలిటీలకు ప్రాధాన్యం యివ్వాలి. కల్తీ ఆహారాన్ని, కల్తీ ఔషధాలను పట్టుకొనే దుకు, దుకాణాల్లోకి, మందుల షాపులోకివెళ్ళి తనిఖీచేసే దుకు మునిసిపల్ అధికారులకు తగిన అధికారాలు ఇవ్వాలని కూడా శ్రీ శ్యామరావు సూచించారు.

నీటిసప్లయి, డ్రైనేజి, ఆస్పత్రులు, విద్యుత్తు సంస్థలను కార్పొరేషన్‌కు స్వాధీనం చేయాలనీ, ప్రాథమిక విద్యను కూడా వారికి అప్పగించాలని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వ వాణిజ్య సంస్థలపై స్థానికపన్నులు విధించేందుకు అవకాశం ఉండాలన్నారు.

ఈ సూచనలను ప్రభుత్వం ఆమోదిస్తే కార్పొరేషన్ల ఆదాయం పెరుగగలదని శ్యామరావు అన్నారు.

.....

రాజ్యాంగంలోని 175 భాగాన్ని రద్దుచేయాలి

నేటివిషమపరిస్థితి పరిష్కారానికిరాజాజీ సూచన

మద్రాసు, ఫిబ్రవరి 11

ద్విభాషా సూత్రం, దానిని అమలుగా సూచించినా, తాత్కాలికంగా సూచించినా కేవలము వలవంటిదనీ, అది కేవలం మోసపూరితమైందనీ, దాని వల్ల కలుషితమణుగా రాహిత్యం, కుట్ర, నిర్లక్ష్యభావం ప్రతికార్యాలయంలోను పెరిగిపోగలవనీ స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి నిన్న ఒక ప్రకటనలో అన్నారు.

హిందీ కొద్దోగొప్పో తెలిసిన యువకులు తమ అధికారాలకు చేరుకు కలిగించాలనే భావానికి రాగలని రాజాజీ అన్నారు.

మద్రాసులోని ఒక పార్లమెంటు సభ్యుడికి, ఒక సంగీత విద్వాంసునికి హిందీలో వచ్చిన లేఖలను రాజాజీ ప్రస్తావించి, ఆ కవర్లపై చిరునామా వాగరి లిపిలో వున్నదనీ ఇది చాలా చీకాకయిన విషయమనిఅన్నారు.

నేటి హిందీ వ్యతిరేక ఆందోళనను తాను సమర్థించడంకాదనీ, దేశములోని సాధారణ పరిస్థితి, బీద ప్రజల దుస్థితివల్ల అల్లర్లు చెలరేగుతున్నాయని రాజాజీ అన్నారు. రాజ్యాంగంలోని 175 భాగాన్ని వెంటనే రద్దుచేయడమొక్కటే నేటి విషమ పరిస్థితికి పరిష్కారమార్గమని రాజాజీ అన్నారు. విద్యార్థులంతా అందోళనను విడమించాలని రాజాజీ సలహాయిచ్చారు.

—.—

బ్రిటిష్ గయానా ఎన్నికలపై నివేదిక

లండన్, ఫిబ్ర 11

గత డిసెంబరులో జరిగిన బ్రిటిష్ గయానా ఎన్నికలు న్యాయంగా జరిగాయనీ, ప్రజల అభీష్టాన్ని ఫలితాలు సాధించాయనీ అరుదేశాల కామనెల్తు జట్టు పరిశీలక బృందం నేడు ప్రచురించిన నివేదికలో తెలిపారు,

జస్టిస్ లేక్‌చంద్ తుఇట్టుకునాయకత్వం వహించారు.

పోలింగు ఐదురోజుల ముందుగా గవర్నరు సర్ రిచర్డు లుయిట్ చేసిన వర్గీకరణ పటర్ల భావాలను తీర్చి దిద్దగలిగిందని ఈ నివేదికలో అన్నారు.

చిత్ర సమీక్ష:

ఉయ్యాల జంపాల

'కొండ గాలి తిరిగింది గుండె ఊసులాడింది' (ఆరుద్ర), 'కాయందదూ ఒరి నాయనా పూవందదూ' (కొసరాజు), 'దాచిన దాగదు వలపు ఇక దాగుడు మూతలు వలదు' (ఆరుద్ర) గీతాలు అనుపమా వారి "ఉయ్యాల జంపాల" చిత్రములో హైలైట్సుగా ఆకర్షణ పాటలుగా అందంగా చిత్రీకరించబడినవిశిష్టతలు. కాగా పెండ్యాల సంగీతానికి, సర్వాపురం ప్రాతపుగోదావరీ తీర దృశ్యాలతో కథను నడిపించుకున్న దర్శకనిర్మాత శ్రీ తిలక్ ప్రావుకతకు అభినందనలదుకోదగిన చిత్రమిది.

శ్రీపతి అను ధనికునికి (గుమ్మడి) మధు (ప్రభాకరరెడ్డి) రవి (జగ్గయ్య) ఇరువురు కుమారులుఅయితే ఇందులో ఒకరు శ్రీపతిఆప్త మిత్రులు చనిపోతూ పెంచమని అప్పగించి పోయిన దత్తకుమారుడన్నమాట. రవిలో కవి హృదయము, మధురోరసికతా హృదయము, ఉన్నాయి. మంచిమనసును ఆరాధించే తత్వం రవిదైతే కనిపించిన పూవునెల్ల ఆఘ్రాణించి వదిలివేయాలనే తత్వం మధుది. మధు సుశీల (వాసంతి)ను ఆలాగే ఆఘ్రాణించి కాలదన్ని వేస్తాడు. తిరుణాళ్ళలో తారసిల్లి నబడి-పోస్టుమాస్టరు వైకుంఠము (రమణారెడ్డి), గోవిందమ్మల (సూర్యకాంతం) కుమార్తె శశిరేఖ (కృష్ణకుమారి) మీద కన్నువేస్తాడు. మధుమద్రాంగవల్ల ఇల్లువిడిచి పోవలనివచ్చిన రవి పల్లెటూరు చేరి వైకుంఠ బడిలో చేర్తాడు. శశిరేఖతో ప్రేమసంభవిస్తుంది నిస్సహాయగాఉన్న సుశీలను కూడా బడిలో చేరుస్తాడు. దానితో అపోహలుప్రారంభమై కథను క్లయిమాక్స్‌కు నడిపిస్తాయి. శశిరేఖను వివాహమాడ ప్రయత్నించిన మధుకు సుశీల భార్యగా వెల్లడికావడమూ, శశిరేఖా రవీ భార్యాభర్తలు కావడమూ దానితోపాటే వైకుంఠం కుమారుడు కైలాసం (చలం), పోస్టుమన్ (చదలవాడ) కుమార్తె పార్వతి (మీనాకుమారి)ని కూడా పెండ్లాడడం జరిగి మూడు జంటలూ ఉయ్యాల జంపాల్లో ఊగులాడుతుండగా కథ ముగుస్తుంది.

కథనంభాషణలు పనిగట్టివ్రాశారు. స్వింగ్ ఇచ్చే ట్విస్టుమ్యూజిక్, కృష్ణకుమారి అపూర్వపాత్రపోషణ, జగ్గయ్య, చలం, పోస్టుమన్ తల్లిగా నటించిన లక్ష్మీకాంతమ్మల నటన పేర్కొనదగిన ప్రత్యేకతలు. తక్కిన వారంతా కథోచితముగానటించారు. హాస్యంకూడనమపాళ్ళలో పోషించబడింది. ఆకర్షక విలువలతో తీసిన ఈ చిత్రం నిడివి కొంత ఎక్కువ అనిపిస్తుంది.

—.—

కైరాన్ హత్య సందర్భంలో మరో వ్యక్తి అరెస్టు

న్యూఢిల్లీ, ఫిబ్ర 11

కైరాన్ హత్య సందర్భంలో నిన్న రాత్రి ఢిల్లీ పోలీసులు మరో వ్యక్తిని అరెస్టు చేశారు. అతనివద్ద 32 బోర్ రివాల్వరు దొరికింది. అతనికి లైసెన్సు లేదు. ఈ వ్యక్తి నిక్కుకాడు. పాతఢిల్లీలోని సెరాయ్ రోహిల్లాగుండా సైకిల్ మీద అతను వెడుతుండగా అరెస్టుచేశారు.

అతను పాతబందిపోటనీ, ఇదివరకు శిక్ష అనుభవించిన వ్యక్తి అని పోలీసులు అన్నారు.

....—

శ్రీ కె. సి. రెడ్డి ప్రమాణ స్వీకారం

భోపాల్, ఫిబ్రవరి 11

మధ్యప్రదేశ్ గవర్నర్‌గా శ్రీ హెచ్. వి. పటాస్కర్ స్థానే ఈవేళ శ్రీ కె. సి. రెడ్డి ప్రమాణ స్వీకారం కావించారు.

కలకత్తాలో విద్యా సంస్థల మూసివేత

భాషా సమస్యపై అసెంబ్లీలో అనధికార తీర్మానామోదం

కలకత్తా, ఫిబ్రవరి 11

దక్షిణ కలకత్తాలో ఈవేళ హిందీ వ్యతిరేకోద్యమ ప్రదర్శనల వల్ల కొన్ని సంఘటనలు జరుగగా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం 15వ తేదీవరకూ నగరములో విద్యాసంస్థ లన్నింటినీ మూసివేస్తూ ఉత్తర్వు చేసింది.

నేడు కొందరు విద్యార్థులు పాఠశాలలకు వెళ్ళకుండా ప్రదర్శనల్లో పాల్గొన్నారు. ఒకపాఠశాలదర్వాన్‌కు కొందరు ప్రదర్శకులకు జరిగిన వాగ్వాదం కొట్లాటగా పరిణమించి నలుగురు విద్యార్థులు గాయపడ్డారు పోలీసులు వచ్చి బాష్పవాయువు ప్రయోగము చేశారు. దర్వాన్ పోలీసులకు లొంగాడు. మరో నలుగురు అరెస్టు అయ్యారు. నిన్నకూడా నగరములో ఈ ప్రదర్శనలు జరిగాయి.

పార్లమెంటులోను, కేంద్ర పాలనలోను, ఆలిండియా పరీక్షల్లోను అన్ని దేశ భాషలకూ ఒకే స్థాయిని సమకూర్చే పద్ధతిని ఆలోచించాల్సిందిగా కేంద్రాన్ని కోరుతూ నేడు పశ్చిమ బెంగాల్ శాసనసభలో ఒక అనధికార తీర్మానం ఏకగ్రీవముగా ఆమోదించబడింది.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు ఈ తీర్మానం ప్రతిపాదించగా హిందీయేతర రాష్ట్రాల వారు సంసిద్ధులయ్యేవరకూ ఆంగ్లాన్ని కొనసాగించాలని డా॥ ప్రతాపచంద్ర చుండర్ (కాం) సవరణ తెచ్చారు.

తూఫాన్ జర్దా

బహుమతి పథకం ఫలితాలు

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన రజతోత్సవ వేడుకల సందర్భంలో మేము తూఫాన్‌జర్దా బహుమతి పథకాన్ని నిర్వహించియున్నాము. ఎగ్జిబిషన్ సొసైటీ కోశాధికారి శ్రీ అబ్దుల్ జబ్బార్ సాహెబ్ ఫారూఖీచే 11-2-1965 సా॥ 5-00 గం॥ ఎగ్జిబిషన్‌లోని మా స్టాల్‌నందు లక్కీ నెంబర్ల డ్రా జరుపబడి బహుమతిపొందిన నెంబర్లు ప్రకటించబడినవి. ఎగ్జిబిషన్ సొసైటీ ఉపాధ్యక్షుడు శ్రీ శంకర్‌జీ అనివార్య కారణాలవల్ల ఈ సందర్భంలో హాజరు కాలేకపోయినారు.

దిగువ చూపబడిన లక్కీ నెంబర్ల కూపన్లు కలిగియున్నవారు ప్రకటన తేదీనుండి ఒక నెలలోపు తూఫాన్ జర్దా స్థానిక కార్యాలయము నుండి తమ బహుమతులు తీసుకొని వెళ్ళవచ్చును.

బహుమతులు	విలువ	లక్కీ నెంబర్లు
1. నేషనల్ ఎల్క్ రేడియో, మోడల్ ఎ 880 6 వాల్వ్స్ 8 బ్యాండ్స్.	800-00	8486
2. నేషనల్ ఎల్క్ ట్రాన్సిస్టర్.	385-00	8357
3. రాలన్‌హుడ్ సైకిల్.	260-00	1894
4. గోల్డు నెక్లెస్, ఉంగరం, కమ్మలు.	250-00	7131
5. ప్యూర్ బనార్సి సిల్క్ చీర.	200-00	9488
6. ఖిరా స్టీల్ అలమారా.	195-00	2087
7. ఉషా ఆప్లేటింగ్ టేబుల్ ఫ్యాన్.	190-00	1549
8. ఉషా కుట్టుమిషన్.	165-00	461
9. డెంటెక్స్ 8 రోజులకు కీయిచ్చే గడియారం.	180-00	11486
10. ప్రెస్టేజ్ ప్రెజర్ కుక్కర్.	80-00	8846
	మొత్తం 2655-00	

మెసర్స్: సల్లురామ్ కాశీనాథ్
ఫర్నిచర్ మర్చంట్స్ లల్లాపుర, వారణాసి.
హైదరాబాద్ ఆఫీసు: ట్రూఫ్ బజార్, టెలిఫోన్: 44916.

జుల్ఫే కాశ్మీర్ హేరాయిల్

1965 అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనములో

లక్కీ ఉచితబహుమతి పథకం జరుపబడినది

10-2-1965 రాత్రి ఎగ్జిబిషన్‌లో హాజరైన ప్రజల సమక్షంలో డ్రా జరిగి దిగువ నెంబర్లు గెలుపొందినట్లు నిర్ణయించనైనది.

బహుమతి	వస్తువు	లక్కీ నెంబర్ (గెలుచుకొన్నవారు)
మొదటి బహుమతి	ట్రాన్సిస్టర్ "నేషనల్ వాయిస్"	5001
రెండవ ,,	రేడియోసెట్ "రెడార్టు"	16198
మూడవ ,,	,, "ఆర్వో"	6288
నాల్గవ ,,	,, "మార్కోని"	5528
ఐదవ ,,	,, "ఆర్వో" జనత	8629
ఆరవ ,,	గోడ గడియారం	4572
ఏడవ ,,	ప్లేన్ లెస్ స్టీల్ టిఫిన్ బాక్స్	8
ఎనిమిదవ ,,	స్టేజ్ "సికర్డు"	7174
తొమ్మిదవ ,,	ఎవర్ సిల్వర్ థర్మస్	2598
పదవ ,,	లెమనాడ్ సెట్	14482
పదకొండవ ,,	రబ్బర్ బకెట్	4775
పన్నెండవ ,,	టేబుల్ ల్యాంప్	8196
పదమూడవ ,,	ఎలక్ట్రిక్ ప్రెస్	12554
పదునాల్గవ ,,	"స్టవ్"	898
పదిహేనవ ,,	పోర్టుఫోలియో	10295

గెలుపొందినవారు తమ వద్దగల కౌంటర్ కూపన్ల చూపి ఈ ప్రకటన తేదీనుండి 15 రోజులలోపు బహుమతి

పూరన్‌దాస్ రన్‌చోడ్‌దాస్ & సన్స్
గుల్జార్ హౌజ్, హైదరాబాద్-2
ఫోన్. 42706 నుండి పొందవచ్చును.
(A. A)

షాలీబండ సిటీ సివిల్ కోర్టు

రెండవ అడిషనల్ జడ్జి ఉత్తర్వు ప్రకారం

కేసు నెం. 88/ 29-1-65 ఒ. ఎస్. నెం: 29 ఆఫ్ 1961

మల్లేపల్లిలో జాక్‌మహల్ టాకీసు వెనుక, విజయనగర్ కాలనీ ఎదుట, పోలీసింగ్ బోర్డు కొత్తగా నిర్మించిన ఇండ్లకు ఆనుకొని 40' కొత్త రోడ్ పైన గల 2 ప్లాట్లు

14-2-1965 ఆదివారం ఉదయం 10.0 గం॥ వేలంలో అమ్మబడును

2 చదువైన ప్లాట్ల నెం: 15, 18, ప్రతి 427 చ. గ. వైశాల్యము కలిగి అధునాతన సౌకర్యములు, బస్, సినిమా కాలేజీలకు సమీపమున వున్న వాటిని ప్రదేశంలో తుదివేలం చేయబడును.

ఆర్. ఆర్. ఆక్షనీర్స్, (గవర్నమెంట్ రిజిష్టర్డ్)
ఉస్మాన్‌గంజ్ ఎదుట, లోయర్ ఖానారోడ్, హైదరాబాద్.
(B. A. P.)

14వ సంయుక్త వారం

వెండితెరకు సరికొత్త వెలుగు నిచ్చిన చిత్రం!
దేవత: హైదరాబాద్

పీనట్ పిక్చర్స్ సమర్పించు అశోక్ మూవీస్
సుమంగళి
కథ-దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు నిర్మాత: గోవిందరాజులు
సంగీతం: మహాదేవన్
నవయుగ విపులులు పిక్చర్స్ ఆధ్వర్యంలో ఎంటర్‌ప్రైజెస్

పీపుల్ - హైదరాబాద్ సెలెక్ట్ - బోలారమ్
ఆటలు: 2-30, 6-00, 9-30.

నేటి రాత్రి నేటి రాత్రి

ఉత్తమమైన అపూర్వరసవత్తర సాంఘికగాథగా ప్రతిదృశ్యాన్నీ క్రిక్కిరిసిన ప్రేక్షకజనం అభిమానించి దర్శిస్తున్న బాక్సాఫీసు చిత్రం

అనుపమ చిత్రం:

ఉయ్యాల జంపాల

నిర్మాత-దర్శకుడు: కె. బి. తిలక్. సంగీతం: పెండ్యాల.

తా: జగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి, రమణారెడ్డి, సూర్యకాంతం, చలం, కుటుంబరావు, ప్రభాకర్ రెడ్డి, మీనాకుమారి, వాసంతి.

జమ్ ఖుద్ ఏర్ కండిషన్డు, హైదరాబాద్.
అలంకార్ సికింద్రాబాద్

నేటి నుండి ఆదివారం వరకు రోజు 4 ఆటలు: ఉ॥ 11-45, 3-00, 6-15, 9-30.

మరియు శ్రీనివాస్—వరంగల్. —పూర్ణా రిలీజ్.

Edited Printed and Published by N. Narotham Reddy, M. A for the Golkonda Publication Ltd. Golkonda Printing Press Hyderabad - (A. P)